సంక్షిప్త వార్తలు...

చిన్నారులకు బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కాశిబుగ్గలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కాశిబుగ్గలో దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్స వాలకు హాజరైన కమిషనర్ సరస్వతి దేవి రూపంలోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బుక్స్ పెన్ను లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని యూత్ ప్రతినిధులు సంతోష్‌వర్మ, సాయి, నరేష్, కిరణ్, సతీష్, శ్రావణ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైకి శుభాకాంక్షలు

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట నూతన ఎస్సై భూక్య చంద్రనాయక్‌ను బుధవారం వర్ధన్నపేట మార్కెట్ మాజీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు మం డల కో ఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ సోపి, మాజీ ఉపసర్పంచ్ కట్ట మహేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఎంపీడీఓ,స్పెషల్ ఆఫీసర్ మాలోత్ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడారు. సద్దుల బ తుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను పార్టీ శ్రేణు లను కోరారు. ప్రజా పాలనలో బతుకమ్మ పండుగను, దసరా ఉత్సవా లను ఘనంగా జరుపుకునేందుకు బందోబస్తు ఏర్పాట్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు,ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, కాంగ్రెస్ పా ర్టీ పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సీనియర్ నాయకులు సునీల్ రావు, పాపారావు, బొట్ల వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నిర్మిస్తున్నారు. బుధవారం వడ్లకొండ వాస్తవ్యులు పంతంగి అమృత-రవీందర్ వారివంతు సహాయంగా రూ.10,116 విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.



కన్నుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పురోహితులు కడివెండి గణేష్ శర్మ, కమిటీ సభ్యులు పూజలు చేశారు. సందర్శకులు దేవులపల్లి నర్మద- శ్రీనివాస్, గుండాల లక్ష్మి- శ్రీశైలం, లోనే రమ- లింగయ్య, గుగ్గిళ్ళ సరోజన- వెంకటేశ్వర్లు దంపతులు పూజలు చేశారు. అనంతరం పలుకలు, బలపాలు, పెన్నులు, నోటుబుక్కులను విద్యార్థు లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి యువజన కళా సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుసాల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, ఉపాధ్యక్షుడు ఉడుత స్వామి, సహాయ కోశాధికారి కోటి, కమిటీ సభ్యులు విక్షిత్వర్ష ఈశ్వర్, రంజిత్, చారి, తదితర భక్తులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు కొండా మురళికి ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్ తూర్పు కోట వద్ద నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు హాజరుకావాలని ఉత్సవ కమిటీ నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని ఆహ్వానించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతిని ధులు మాట్లాడుతూ తూర్పు కోట అఖిలపక్షం ఆధ్వర్యంలో దసరా ఉత్సవ కమిటీ వేసుకుని ఏర్పాట్లు చేస్తున్నట్టుచెప్పారు. తమ ఆహ్వానం మేరకు కొండా మురళి దసరా ఉత్సవాలకు హాజరవుతానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్‌ను కొండ మురళి సత్కరించారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నంను మర్యాదపూర్వకంగా కలిసి ద సరా ఉత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్, కమిటీ సభ్యులు బోయిని దూడయ్య, బేడిదే వీరన్న, కందిమల్ల మహేష్, నంద్రే అమర్, ధర్మరాజు, శ్రీధర్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద జ్యోతిష్య పండి తులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి మాట్లాడుతూ.. విద్య ,ఉద్యోగ, స్వయం ఉపాధి, వృత్తి వ్యాపారాల్లో, వాణిజ్య వ్యవహారాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. చిన్నారులు విద్యార్థులు పాల్గొని సరస్వతికి పెన్నుల మాలలు వేసి పుస్తక ప్రసాదం సమ ర్పించారు. ఆలయ అర్చకులు శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్‌రావు, న్యాయ వాది కొమ్ము రమేష్ యాదవ్ మానస, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి రుక్మిణి, కొమ్ము రాజేందర్ అర్చన, రామరపు సుమలత రాము, శ్రీనివాస్ స్రవంతి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

'ఏనుగల్ నుండి లింగంపల్లిని వేరు చేయాలి'

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్‌లో విలీనమైన లింగంపల్లిని వేరుచేసి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ సీఈవో రాంరెడ్డికి వినతిపత్రం అం దజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. 2018 నూతన పం చాయతీ చట్టం ప్రకారం 500 వందల జనాభా కలిగిన ప్రాం తా లను గ్రామపంచాయతీలుగా మార్చాలనే పద్ధతి ప్రకారం గుర్తించి నూ తన గ్రామపంచాయతీ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకో వాలని కోరారు. ఏనుగల్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు దూరంగా ఉన్నాయని, దీంతో ఇక్కడి ప్రాంత వాసులు పలు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. తమ ప్రాంతంలో సుమారు 900కు పైగా జనాభా ఉందని ఇదే ప్రాతిపదికగా తీసుకుని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రామకృష్ణ, మాసాని భాస్కర్, రవీందర్, ప్రభాకర్, సుధాకర్, కమల్ హాసన్, చిర్ర మహేందర్, స్వామి, నిత్యానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం అక్టోబర్ 10, 2024

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

నవతెలంగాణ - పర్వతగిరి



వర్ధన్నపేట మండలం లోని కట్ర్యాల శివారు పెట్రోల్ బంక్ వద్ద బుధవారం ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వర్ధన్నపేట నుండి వరంగల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇల్లంద నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను వర్ధన్నపేట మం డలం కట్ర్యాల శివారు పెట్రోల్ బంక్ వద్ద ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికి స్వల్ప గాయాలు కాగా, ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనుకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆయనను స్థానికులు గమనించి వరంగల్ ఎంజీఎంకు తర లించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు.

పూల పండుగకు సర్వం సిద్ధం



'ఒక్కేసి పువ్వేసి చందమామ
రాశికలుపుదాం రావే చందమామ
నీరాశి కలుపుల్లు మేం కొలువమమ్మ
నీనోము నీకిత్తనే గౌరమ్మ
అదిచూసిమాయన్న గౌరమ్మ
ఏడేమేడల మీద పల్లెకోటల మీద
దొంగలెవరో దోచిరీ గౌరమ్మ'..
'చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోన'..
'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ
ఏమేమి కాయొప్పునే గౌరమ్మ
తంగేడు పువ్వొపునే గౌరమ్మ'..

నేడు సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అక్టోబర్ 2 ఎంగిలిపూల బతుకమ్మ నుంచి 8రోజులుగా సాగిన బతుకమ్మ పండుగ చివరి అంకంలోకి ప్రవేశించింది. తొమ్మిదవ రోజు నేడు(గురువారం) సద్దుల బతుకమ్మను జరు పుకునేందుకు ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిర్వహించే అన్ని చెరు వులు, కుంటల వద్ద విద్యుత్ అలం కరణలు, తాగునీటి వసతి, పారిశుద్ధ్యం పనులు పూర్తి చేసి అన్ని ఏర్పాట్లు చేశారు. తంగేడు, గునుగు, తామర, గుమ్మడి, బంతి, చేమంతిపూలతో సి బ్బులలో గుమ్మడి ఆకులను పేర్చి బతుకమ్మ లను వివిధ పూలతో రూపొందిస్తారు. కాగా నేటి సద్దుల బతుకమ్మకు మహిళలు, ఆడప డుచులు, యువతులు సంసిద్ధమవుతున్నారు. సద్దుల బతుకమ్మ రోజే దుర్గాష్టమి జరుపుకుం టారు. ఐదు రకాల నైవేద్యాలను తయారు చేసి సద్దులతో సాయంకాలం బతుకమ్మలు, సిబ్బి లను పట్టుకొని నిమజ్జనానికి బయలుదేరు తారు. పలు దేవాలయాల వద్ద గుమికూడికొని మధ్యలో బతుకమ్మలనుంచి మహిళలు, యువ తులు చుట్టు తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొంటారు. అనం తరం నీళ్లల్లో నిమజ్జనం చేసి పసుపు, కుంకు మలను పంచుతారు. నైవేద్యాన్ని సమర్పించాక బతుకమ్మలతోపాటు తీసుకువచ్చిన ఐదు రకాల చిరు ధాన్యాలతో తయారు చేసిన 'సద్దుల'ను అందరికీ పంచుతారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

రాష్ట్ర పండుగగా నిర్వహించే సద్దుల బతు కమ్మను అధికారికంగా ఘనంగా నిర్వహిం చడం ఆనవాయితీగా మారింది. రెండ్రోజులుగా జిల్లా కలెక్టరేట్‌లలో మహిళా ఉద్యోగులంతా కలిసి బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మహిళలు, యువతులకు పండుగ శు భాకాంక్షలు తెలిపారు. హన్మకొండలో వేయిస్తం బాల దేవాలయం, పద్మాక్షిగుండం, బంధం చె రువు, వరంగల్‌లో భద్రకాళి చెరువు, చిన్నవ డ్డేపల్లి చెరువుల వద్ద బతుకమ్మ ఆడుతారు. ఇందుకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.



ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మం దిరంలో బుధవారం వ్యవసాయశాఖ అధికారి అను రాధ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం ఎలా గుర్తించాలి అనే అంశంపై అగ్రిక ల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ శరత్ చం ద్ర, డాక్టర్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, ఏవోలు ఏఈఓలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎం ఓ సురేఖ, డీసీఓ నీరజ, డీసీఎస్ఓ ఉమారాణి, డీఎంసివిల్ సప్లై సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు పండించిన పం టల కొనుగోలుకు జిల్లాలో 203 కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేశారని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం వడ్లను నిల్వ చేసేందుకు వేరువేరు కౌంటర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని స్వీకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రస్తుత ఖరీఫ్ ధా న్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే వి షయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఎజిల్లాలోని వివిధ మండల స్థాయి వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నివేదికలు సమర్పించా లని అన్నారు. తద్వారా ఆయా మండలాల్లో ముం దస్తుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో తాలు, మాయి చ్చర్ నిబంధనల ప్రకారం ఉంటే మిల్లులకు తర లించాలన్నారు. ఒక్కో గన్నిబ్యాగ్‌పై ఆయా కొను గోలు కేంద్రం, రైతుల గుర్తింపు నెంబర్లతో ధాన్యం సేకరణ జరుగుతుందని అన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

పత్తి కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభిం చాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో బుధవారం జిల్లా మార్కెట్ అధికారి సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీసీఐ పత్తి కొనుగోలు చే సేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముం దస్తు ఏర్పాట్లలో భాగంగా అదనపు కలెక్టర్ జి సం ధ్యారాణి, వ్యవసాయశాఖ అధికారి అనురాధ; సీసీ ఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ్ దేవా, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి, వివిధ రైతు సంఘ నాయకులు,కాటన్ ఛాంబర్ బాధ్యులు వీర రావుతో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పత్తి కొ నుగోలు ప్రక్రియలో నష్టం జరగకుండా చూడాలని చెప్పారు. పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడా లని, పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని రైతు సంఘం నాయకులు కోరిక మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరగా పత్తి కొనుగోళ్ల ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని మార్కెట్ కార్యదర్శులు,నర్సంపేట జి రెడ్డినాయక్, వరంగల్ నిర్మల, వర్ధన్నపేట శ్రీనివాస్, నెక్కొండ కృష్ణ, మీనన్‌రావు, కౌలు రైతుల హక్కుల నాయకుడు భీరం రాములు, రైతు కూలీ సంఘం నాయకులు మొగిలి, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చలో ఎల్బీ స్టేడియం

నవతెలంగాణ-వరంగల

డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకొనుటకు ఎల్బీ స్టేడియంకు ఆరు టిజి ఆర్టీసీ బస్సులను కలెక్టరేట్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 263 మంది డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకు నేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ప్రతి టీజీ ఆర్టీసీ బస్సులో మండల విద్యా శాఖ అధికారి పర్యవేక్షణలో ఏఎస్ఎం, పోలీస్, డ్రైవర్, సీఆర్పీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సం క్షేమ ఫలాలు అందిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధి పైడిపల్లిలో రూ.50 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సం దర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా 80ఫీట్ల రోడ్డును వేయిస్తానన్నారు. రోడ్డు నిర్మా ణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు అధైర్యపడవద్దని అ న్నారు. నియోజకవర్గానికి 35,000 ఇల్లు కేటా యించగా తాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తన నియోజకవర్గంలో దళితులు ఎక్కువ ఉన్నందున 5000 ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కానీ, మరే ఇతర సంక్షేమ పథకాల విషయంలో ఎవరికి డబ్బులు ఇవ్వొద్దన్నారు. ఏ సమస్య ఉన్న డయల్ యు వర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107కు తెలియజేస్తే పరిష్కార ది శగా ముందుకు వెళ్తామన్నారు. అనంతరం దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కా ర్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్, మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం నాయ కులు బుద్దే పెద్దన్న, జన్ను అరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనుల్లో ప్రమాణాలు పాటించాలి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ఇంజినీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటిం చాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయి బిల్లుల చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి ప నులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా హను మకొండ పరిధి హంటర్ రోడ్ లోని దుర్గ దేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్-3 లోటస్ కాలనీ, వంగాపహాడ్ లోని కమ్యూనిటీ హాల్, యాదవ నగ ర్‌లో నిర్మిత రోడ్‌ను పరిశీలించారు. వంగపహాడ్‌లో నిర్మించిన ఎస్‌సి క మ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్‌లో స్తంభంపల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునిపేట్, రంగశాయి పేట్ ప్రాంతాల్లో పర్యటించి డ్రెన్‌లు, సీసీరోడ్‌ల నాణ్యతతోపాటు ఎంబీ బుక్‌లు పరిశీలించారు. అనంతరం హంటర్ రోడ్‌లో పర్యటించి వివిధ దు కాణాల ట్రేడ్ లైసెన్సులను తనిఖీ చేశారు. లైసెన్స్‌లు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న మారుతి సుజుకి షోరూం, టైల్స్ దుకాణంతో పాటు పెట్రోల్ బంక్ వారికి జరిమానా విధించాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఈ రాజయ్య, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఇన్‌చార్జి ఈఈ సంతోష్ బాబు, డీఈలు అజ్మీరా శ్రీకాంత్, రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్, ఏఈలు రాగి శ్రీకాంత్, మేనక, శానిటరీ ఇన్‌స్పె క్టర్ భాషానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను ఉత్సవ సమితి పరిశీలన

నవతెలంగాణ-కాశిబుగ్గ

చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జరుగుతున్న పనులను బుధవారం ఉత్సవ సమితి ప్రతినిధులు పరిశీలించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు. లైటింగ్, సౌండ్ సిస్టం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ క్లీన్‌గా ఉండేట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ దసరా ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్ కన్వీనర్ భయ్య స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, రాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాష్ కొలారియా, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలకు ప్రజలు హాజరవ్వాలి

- ఉర్సు దసరా కమిటీ అధ్యక్షుడు సంజయ్ బాబు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉర్సు రంగలీలా మైదానం వద్ద జరుగుతున్న దసరా ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉర్సు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు కోరారు. బుధవారం కరీమాబాదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్ తదితరులు మాట్లాడారు. 100ఏండ్లుగా వరంగల్ నగ రం ఉర్సుగుట్ట రంగలీల మైదానంలో దసరా, రావణ వధ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జిల్లాకు చెందిన ప్రజాప్ర తినిధులు, వివిధ శాఖల అధికారుల సహకారంతో పాటు దాతల సహకారంతో ఉ త్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వ హణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స మావేశంలో ఉత్సవ కమిటీ సహాయ కోశాధికారి వెలిదే శివమూర్తి ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ఉపాధ్యక్షులు రాంప్రసాద్, రంజిత్ గౌడ్, సం దీప్, వెంకటేశ్వర్లు ప్రతినిధులు వాసు, అజయ్, అఖిల్, అశోక్, మహేష్, శ్రీను, గోవర్ధన్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు 4రోజులు సెలవులు

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌కు పండగ సందర్భంగా నాలుగు రోజులు సెలవులు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రకటించారు. ఈనెల 10 నుంచి 13వ వరకు వరుసగా నాలుగు రోజులు మార్కెట్ కు సెలవులు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. 10న దుర్గాష్టమి, 11న మహా ర్నావమి, 12న దసరా, 13న ఆదివారం ఉన్నందున రైతు సోదరులు, కార్మికులు, వ్యాపారులు గమనించి సహకరించాలని సూచించారు. మార్కెట్‌కు సెలవు రోజుల్లో రైతులు సరుకులు తీసుకు రావద్దని, 14న మార్కెట్ యధావిధిగా కొనసాగుతుందన్నారు.



బొడ్రాయి ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ గ్రామ పంచాయతీ పరిధి బోటి కాడి తండా, ఉట్టి తండా అక్క తండాలలో బొడ్రాయి వేడుకలు నిర్వహి స్తున్నారు. ఈసందర్భంగా బొడ్రాయి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. కమిటీ ఆర్గనైజింగ్ నిర్వాహకులుగా భూక్యా మోహన్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భూక్య రాములు, భూక్ శ్రీనివాస్, భూక్య వీరన్న నాయక్, బానోత్ శీను నాయక్, గుగులోత్ కిషన్ నాయక్, భూక్య భజ్జు నాయక్, భూక్యా రమేష్ నాయక్, భూక్య మోహన్, బిక్యా, హాట్య,భూక్య వీరన్న నాయక్, భూక్య శ్రీనివాస్ (డాన్), ధరావత్ హనుమ, తదితరులు పాల్గొన్నారు.

మహా నగర ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

- మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర ఆడపడుచులు అందరికీ నగర మేయర్ గుండు సుధారాణి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ప్రతి ఒక్కరూ పండగని ఆనం దోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సాంప్రదా యాలను చాటేలా బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహిస్తున్నదని మేయర్ తెలిపారు. సద్దుల బతుకమ్మ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మేయర్ కోరారు.

రెండు గంటల వ్యవధిలో తల్లీ కొడుకుల మృతి

- ముల్కనూరుగ్రామంలో విషాదం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తల్లిమృతి చెందిన రెండు గంటల వ్యవధిలోని కుమారుడి గుండె ఆగిపోయిన సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ముల్కనూరు గ్రామానికి చెందిన చిదురాల శోభా, లక్ష్మణ్ దంపతులు కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి ఇద్దరుకుమారులు బాలు, సాయికిరణ్‌లు ఉన్నారు. మూడేళ్ల క్రితం చిదురాల శోభ (40) నడుము నొప్పితో అనారోగ్యానికి గురై ప్రస్తుతం లేవలేనిస్థితిలో ఉంది. చిన్న కుమారుడు సాయికిరణ్ (20) ఏడాదికాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శోభ బుధవారం ఉదయం మృతి చెందారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న సాయి కిరణ్‌కు తల్లి మృతి వార్త తెలియడంతో భోరున విలపిస్తూ రెండు గంటల వ్యవధిలోని మృతిచెందాడు. ఒకే రోజు కుటుంబంలో భార్య, కుమారుడు మృతిచెందడంతో భర్త లక్ష్మణ్, పెద్ద కుమారుడు బాలు పరిస్థితి దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొన్నారు. మృతుల అంత్యక్రియలకు వారి వద్ద డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులే చందాలువేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు ఒకే రోజు కుటుంబంలోని ఇద్దరు మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

- తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని తాళ్లకుంట చెరువు శిఖము ప్రాంగణంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ పర్వదినానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్‌తో కలిసి సద్దుల బతుకమ్మ మైదానాన్ని సందర్శించి పరిశీలించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలు చెరువువద్దకు రాకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మ నిమజ్జనానికి చెరువులోకి దిగకుండా మల్టీపర్పస్ సిబ్బంది చెరువు వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలోకి పురుషులు రాకుండా చూడాలని, మహిళలు స్వేచ్ఛగా ఆడుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాంగణాన్ని చదును చేయించడంతో సంతృప్తి వ్యక్తంచేశారు. తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను పంచాయతీ కార్యదర్శి రత్నాకర్‌కు వివరించారు.

తహసిల్ధార్‌పై దాడిని ఖండిస్తున్నాం : టీఎన్జీఓస్



నవతెలంగాణ-సుబేదారి

విధి నిర్వహణలో ఉన్న వరంగల్ తహసిల్దార్‌పై పలువురు దాడికి పాల్పడడాన్ని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అత్యవసర సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎస్సార్ నగర్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా స్థల పరిశీలన చేయడానికి వెళ్లిన వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్‌పై దాడికి ప్రయత్నించిన, స్థానికులను రెచ్చగొట్టిన వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని అధికారులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, సారంగపాణి, లక్ష్మీప్రసాద్, సురేష్, రాజేష్‌ఖన్నా, భగవాన్‌రెడ్డి, రాజీవ్, పద్మ,అనూప్, శ్రీనివాస్, మిస్బా, రాజేశ్వర్‌రెడ్డి, ఎర్ర ప్రగడ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఇంట్లో చోరీ : పోలీసుల దర్యాప్తు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి ఇంట్లో చోరీ జరిగిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం శాయంపేట మాజీ సర్పంచ్ చంద్రమౌళి గుండె నొప్పితో బాధపడుతూ ఉండడంతో గత నెల రోజుల క్రితం ఇంటికి తాళం వేసి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. ఇటీవల శస్త్ర చికిత్స జరగడంతో బుధవారం ఆస్పత్రి నుండి డిశ్చార్జి అయ్యి ఇంటికి వస్తుండడంతో, ఇంటిని శుభ్రం చేయాలని చంద్రమౌళి మరదలు మిట్టపల్లి విజయనిర్మలకు చెప్పడంతో, ఆమె ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరుచుకొని ఉండడం, ఇంట్లో సామాగ్రి చిందరవందరగా పడిఉండడంతో ఆమె చంద్రమౌళి కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. దీంతో చంద్రమౌళి సూచన మేరకు స్థానిక మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఎస్సై సిహెచ్.ప్రమోద్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని చంద్రమౌళి ఇంటి తలుపులకు ఉన్న బెడ్‌రూమ్ స్క్రూలు తొలగించబడి ఉండడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు సందర్శించి సంఘటనపై దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలు సేకరణ చేపట్టారు. రాత్రి 8 గంటలకు చంద్రమౌళి అతని కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవడంతో ఎస్సై విచారణ చేపట్టారు.

ప్రజలకు మంత్రి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం జరగబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మంత్రి సురేఖ తెలంగాణ ఆడపడుచులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రంగురంగుల పూల రూపంలోని ప్రకృతి పట్ల ఆరాధనను, స్త్రీ శక్తిని కొలిచే పండుగగా బతుకమ్మ పండుగకు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానమున్నదని మంత్రి అన్నారు. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు యావత్ తెలంగాణ పూలవనాన్ని తలపించేలా బతుకమ్మలతో కొత్త కళను సంతరించుకున్నదని మంత్రి సురేఖ అన్నారు. చారిత్రకంగా బహదమ్మ(పార్వతి దేవి) పేరు మీదుగా బతుకమ్మ పండుగ సంప్రదాయంగా స్థిరపడిందని మంత్రి సురేఖ తెలిపారు. భూమాతతో, జల సంపదతో మానవ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఒక సంబరంగా వేడుకలను జరుపుకోవడమే బతుకమ్మ పండుగ పరమార్థమని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందక ఇబ్బందులు

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నయీంనగర్

డెంగ్ ఫీవర్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సేవలు అందించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 4నెలలుగా విషజ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎక్కువగా డెంగ్యూ వైరస్‌తో పాటు కాఫ్, జ్వరం, వంటినొప్పులతో వారంరోజులుగా ప్రభుత్వ హాస్పిటల్‌చుట్టూ తిరుగుతున్నా సరియైన వైద్యం అందక పేద,మధ్య ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రిల్లో డబ్బులుపెట్టలేని పరిస్థితులలో ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్‌లో సరైన వైద్యంతో పాటు కావలసిన ల్యాబ్‌టెస్టులు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎక్కువగా డెంగ్యూతో ఇబ్బందులు పడుతున్నారని దీనిని అరికట్టే విషయంలో ప్రభుత్వ వైద్యులు, యంత్రాంగం పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా డెంగ్యూ ఫీవర్‌ని అరికట్టే విషయంలో ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వానికి, రైతులకు అనుసంధానంగా పనిచేయాలి

- మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలకవర్గాలు రైతులు, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్.నాగరాజులకు రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు దామెర ఫ్లై ఓవర్ ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ నుండి గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు భారీబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అని,మార్కెట్ కమిటీ రైతులకు మేలుచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు, రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాలకమండలి విజయవంతంగా సేవలందించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు.పాలకమండలి నిస్వార్థంగా కృ షిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పెద్దపీటవేస్తుందని, రైతుల సంక్షేమమేముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ఆత్మకూరు వ్యవసాయ కమిటీఅభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ప్రకారం అభివృద్ధి చేసుకుందామన్నారు.

ఇచ్చిన మాటప్రకారం రూ.2లక్షల లోపు ఉన్న రుణమాఫీని అమలుచేసి తీరుతామని, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతుబీమా, రైతుభరోసా,షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరాపెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డవారికి ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న వారిని అభివద్ధి చేసేందుకు వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక క్రమశిక్షణతో, ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ప్రాధాన్యత క్రమంలో భాగంగాఒక్కొక్కటి అమలు చేస్తూ, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రైతు రుణమాఫీ చేస్తామని, అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు.

ఈకార్యక్రమంలో ఏఎంసి నూత న పాలక మండల కమిటీ వైస్‌చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, సభ్యులు కాడబోయిన రమేష్, పిట్టల రాజేందర్, రవి యాదవ్, షేక్ నవీర్, పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల తిరుపతి, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవిందర్‌రెడ్డి, ఏఎంసీ వ్యవస్థాపక మాజీ చైర్మన్ బోరిగం స్వామి, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురంరమేష్, మాజీజెడ్పిటిసి కక్కెర్ల రాధికరాజు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ ఎంపీటీసీలు అర్షం వరుణ్‌గాంధీ, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, కంచ రవి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, అలువాల రవి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కడియం





నవతెలంగాణ-ధర్మసాగర్

ముదిరాజుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రిజర్వాయర్లో చేపపిల్లలను కలిపే కార్యక్రమం ధర్మసాగర్ మండల ముదిరాజుల సంఘం అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమం నిమిత్తం వారి ఆర్థికస్థితిని పెంచేందుకు 100శాతం సబ్సిడీ కింద ఇస్తున్న ఉచిత చేప పిల్లలను రిజర్వాయర్‌లో వదలడం జరిగిందన్నారు. ఈ దశలో ఈ సంవత్సరానికి మొదటి విడతగా 6లక్షల చేప పిల్లలను వదిలినట్లు చెప్పారు. ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకబీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబానికి భరోసాగా నిలుస్తుందన్నారు. ముదిరాజుల అధ్యక్షులు వదిలిన చేప పిల్లలు నిల్వ ఉండటం లేదన్న అభ్యర్థన మేరకు రిజర్వాయర్‌లోని చేప పిల్లలు నిల్వ ఉండడానికి రిజర్వాయర్ గేట్ల వద్ద ఇనుపషీలతో చేప పిల్లలు బయటికి వెళ్లకుండా కట్టుదిట్టమైన వలయంతో భద్రతను ఏర్పాటు చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు, మత్స్యశాఖ అధికారులకు, నీటిపారుదల శాఖలకు వారి సలహా సూచనలు ఇచ్చారు.

ధర్మసాగర్ రిజర్వాయర్ ప్రాంతాన్ని ఏకో టూరిజం గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను సిద్ధంచేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. వీటిని త్వరలో ఏర్పాట్లు పూర్తిచేసి, స్థానిక ప్రజలకు ఆర్థికంగా ఎదగడం కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంచి శాఖ జిల్లా డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ, మత్స్య శాఖ జిల్లా ఏడి నాగలక్ష్మి, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, స్థానిక మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఎర్రబెల్లి శరత్, రొండి రాజుయాదవ్, జాలిగాపువనమాల,గుర్రపు ప్రసాద్, యాద కుమారస్వామి,బొడ్డు లేనిన్, ముదిరాజుల నాయకులు అశోక్, సదానందం, శేఖర్, తిరుపతి, కుమారస్వామి, కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు సీఐటీయూ నిరంతర పోరాటం

- సీఐటీయూ కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కార్మిక హక్కుల సాధనకు సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ అన్నారు. బుధవారం రాంపూర్ ఇండస్ట్రీలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై పలు కంపెనీలలో సర్వే చేశారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను సవరించి నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా కేవలం యాజమాన్యాలకు అనుకూలంగా ఆ లేబర్ కోడులను తయారుచేసింది, అని దీనివలన కార్మికులు సమ్మె హక్కు, కనీస వేతన హక్కు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు బోనస్, పండుగ అలవెన్స్ లు వారాంతపు సెలవులు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు , కార్మికులు ఎన్నో విధాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు మళ్లీ 12 గంటలు పనిచేయాలని చట్టం చేయడం. ఇలాంటి అనేక రకాలైన కార్మికుల హక్కులు హరించకపోయి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా కార్మిక రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో కూడా కార్మికుల పట్ల ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపిస్తుందని, కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులు , వలస కార్మికులు విపరీతంగా పెరిగిపోతున్నారని, వారికి పని భద్రత కల్పించాలని, 1979 నాటి అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, ప్రతి కార్మికునికి ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 12 గంటలు పని చేయిస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాంపూర్ లోని పలు రకాల ఇండస్ట్రీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, కార్మిక చట్టంలోని హక్కులు ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు జరపడం లేదని, కార్మిక శాఖ అధికారులు ఇండస్ట్రీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, లేనిచో సర్వేలో వచ్చిన సమస్యలను అధ్యయనం చేసి రాబోవు కాలంలో కార్మిక హక్కుల సాధనకు సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు రాజిరెడ్డి, రమేష్, వినయ్, గడ్డం అశోక్, రామంచసారంగపాణి, ఓరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రేతకు రూ.30 వేల జరిమానా



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలము వావిళ్ల కుంట తండాకు చెందిన గుగులోతు లింగా గుడుంబా విక్రయించినందుకు తహసిల్దార్ కోమి రూ.30 వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ జీఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ గతంలో ఎక్సైజ్ సిబ్బందికి గుడుంబా విక్రయిస్తూ గుగులోతు లింగా పట్టుబడ్డాడు. స్థానిక తహసిల్దార్ ఎదుట బైండోవర్ కావడం జరిగింది. ఆసమయంలో గుడుంబా అమ్మకాలు చేయము అని చెప్పేసి, గుడుంబా అమ్మకాలు చేసినట్టు అయితే మేము ఆరు నెలలు జైలు శిక్ష, తగిన జరిమానా కడతామని చెప్పేసి స్థానిక తహసిల్దార్ ఎదుట వీరు బైండోవర్ కావడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఉల్లంఘించి గుడుంబా అమ్మకాలు జరుపుతూ మరొకమారు గుగులోతు లింగం కాజీపేట ఎక్సైజ్ సిబ్బందికి పట్టుపడడంతో బ్రీచ్ కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరు పరచి రూ.30వేల జరిమానా విధించినట్టు తెలిపారు. అలాగే వావిళ్లకుంటతండాలో మరొక ఇద్దరు, లోక్యతండాలో ఇద్దరూ స్థానిక పోలీసుల కన్ను కప్పి గుట్టు చప్పుడు కాకుండా ఘన్పూర్ లిమిట్స్‌కు చెందిన బొత్తలపల్లి తండా, ఫతేపూర్ నుండి దొంగ చాటుగా గుడుంబా తెచ్చుకొని ఇక్కడ గుడుంబా అమ్మకాలు కొనసాగిస్తున్నారని సమాచారం ఉందని. వారిపై త్వరలోనే కేసును నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్వచ్ఛందంగా గుడుంబా అమ్మకాలు మానుకోవాలని హెచ్చరించారు.

గుగులోతు లింగం ను పట్టుకొని స్థానిక తహశీల్దారు ముందు హాజరు పరిచిన వారిలో ఎక్సైజ్ ఎస్సై మమత, సిబ్బంది ఖలీల్, కోటిలింగం, వీరమల్లు, లాలయ్య, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

రాజధానికి తరలిన డీయస్సీ ఉద్యోగార్థులు



నవతెలంగాణ-సుబేదారి

డీయస్సీకి-2024కి ఎంపికైన ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ముఖ్యమంత్రి సభకు హైదరాబాద్ తరలివెళ్లారు. హనుమకొండ జిల్లా నుండి వివిధ కేటగిరీల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన 169మంది ఉ పాధ్యాయ ఉద్యోగార్థులు బుధవారం హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి సమావే శానికి హాజరై నియామక పత్రాలను స్వీకరించడానికి తరలి వెళ్లారు. ఉదయం 8 గంటలకు కలెక్టర్ కార్యాలయంవద్ద అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి , డీఈవో డి.వాసంతి జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరతను నివారించడానికై తక్కువ సమయంలో డీయస్సీ నిర్వహించి వెంటనే నియామక పత్రాలు అందజేస్తున్న ముఖ్యమంత్రికి విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్లు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి ఎంఈఓలు ఎ.వెంకటేశ్వరరావు, సత్యనారాయణరావు, హెచ్‌ఎంలు బి.సంధ్యారాణి, సిహెచ్.మధు, ఏఎస్‌ఎం, డీసీబీ సెక్రెటరీ డాక్టర్ బి.రామ్‌ధన్, జిసిడిఓఎస్ సునీత, జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాసస్వామిలు తరతలివెళ్లారు.

మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన ట్రాఫిక్ ఏసీపీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 23 శాఖలు ప్రారంభించిన కీర్తి మెడికల్స్ నూతనంగా హనుమకొండ చౌరస్తాలో తన 24వ శాఖను ప్రారంభించింది. బుధవారం హనుమకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన శాఖను ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో వేలాదిరకాల మందులతో ఫార్మసీరంగంలో ప్రత్యేక మందులను కలిగి ఉన్న కీర్తి మెడికల్ రెండవ పెద్ద నగరమైన ఓరుగల్లు ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్లు లోకి రెడ్డి తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డిమాట్లాడుతూ విశేషమైన అనుభవం అన్ని అర్హతలు గల వ్యక్తులతో దాదాపు 35వేల రకాల మందులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 24 గంటల సేవలే కాకుండా డోర్ డెలివరీ ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలకు ఉచితంగా డోర్ డెలివరీ కల్పిస్తున్నామని అన్నారు.

జనరల్ సర్జికల్ బేబీ కేర్ మొత్తం మూడు ఫ్లోర్ లలో వేర్వేరు విభాగాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ ఎక్కడికి వెళ్లకుండా ఉండాలనే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ సతీష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు ఆడుకునే ప్రదేశాలలో అన్నిఏర్పాటు చేసినట్లు ఆయా గ్రామాల కార్యదర్శులు తెలిపారు. దామెరలోని గిద్దేకుంట పోచమ్మ వద్ద ఏర్పాట్లు చేశారు. ఒగ్లాపూర్ లో ఈ రాయి చెరువు పక్కనగల గుట్టవద్ద ఆటస్థలాన్ని ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలను అమర్చారు. ఊరుగొండ పెద్ద చెరువు మత్తడి వద్ద ఏర్పాటు చేశారు. పులుకుర్తిలో రంగనాయకుల చెరువు వద్ద గట్టుపై విద్యుత్ దీపాలతో అలంకరించారు.దమ్మన్నపేట, కోగీలవాయి,వెంకటాపూర్, సింగరాజుపల్లి, పసరగొండ మొదలైన గ్రామాల్లో కూడా ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులు మనోహర్, నరేష్, శ్రీను తదితరులు తెలిపారు.

ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన చిలువేరు రమేష్ నియమితులయ్యారు.ఈ మేరకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ బుధవారం రమేష్‌కు నియామకాపత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ఉద్యమకారుల ఆత్మ గౌరవం,సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తన సేవలు గుర్తించి మండల అధ్యక్ష పదవి నుండి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్ కు,తన తోటి ఉద్యమకారులకు రమేష్ కతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

కాళరాత్రి అలంకరణలో భక్తులకు దర్శనం



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మ వారు ఏడవరోజు కాళరాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాళరాత్రి పూజ, నిత్యాహ్నికము, శ్రీ సూక్త పారాయణ ము, మహానైవేద్యము, నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాల య కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగే శ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పారాయణ, విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

మారుమూల మండలాల నుంచి డీఎస్సీకి 23మంది ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్, పలిమెల మారుమూల మండలాల నుండి డీఎస్సీకి 23మంది ఎంపిక కావడం విశేషం. దసరా పండుగ సందర్భంగా డీఎస్సీలో ఎంపికైన ఇండ్లల్లో సంబరాలు జరుపుకున్నారు హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందుకున్నారు. మహదేవపూర్ మండలం సూరారం నుండి బండం రాణి, బండం సరిత, బండం సౌజన్య, లేళ్ల స్వప్న రాణి, దామరకుంట సుకన్య, సూరం కవిత, నగునూరి సాయికృష్ణ, బెగులూరు దారం శివాంజనేయులు, అంబటిపల్లి ముష్కె నరసింహస్వామి, దామరకుంట శ్రీకాంత్, గోనే సాయికుమార్ గోల్కొండ త్రివేణి, మేరాజ్, ఎల్కేశ్వరం ఎర్రని సమ్మయ్య, బొమ్మ పూర్ తలుగు ప్రవీణ్ కుమార్, సుధాకర్, మహదేవపూర్ నుండి రామ్మూర్తి మరో ముస్లిం అమ్మాయి కుదురుపల్లి నుండి సల్ల ప్రియాంక, ఆత్మకూరి త్రివేణి, కాళేశ్వరం నుండి నగేష్, పలిమెల మండలంలోని మైడిగడ్డ నాగరాజు, ముకునూరు మట్టి ఆదిలక్ష్మి మొత్తం 23 మంది ఎంపిక కావడం పట్ల వారి తల్లిదండ్రులు, బంధువులు అభినందించారు.

పేదరికాన్ని జయించి..

టీజీటీ గురుకుల, డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన యువతి

నవతెలంగాణ-రేగొండ



పేదరికం, పట్టుదల కష్టపడే తత్వం ఉంటే ఏదైనా సాధించవచ్చు నని నిరూపించింది ఓ యువతి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన బలుగూరి నవత రెండు ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకుంది. రంగయ్య పల్లి గ్రామానికి చెందిన బలుగూరి సులోచన ప్రభాకర్ దంపతుల సం తానం నవత విద్యార్థి దశ నుంచి చదువుల్లో పట్టుదల,ప్రతిభ కనబరుస్తూ అందరి మన్ననలు పొందింది. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తూ నవతను చదివించారు. వివాహం అయిన తన చదువును కొన సాగించారు. డీఎడ్, బిఎడ్, పిజి పూర్తి చేసిన నవత పలు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి రెండు ఉద్యోగాలు సాధించారు. 2013లో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా నవత రెండు కాళ్ళు విరిగాయి. అయినా పట్టుదలతో ప్రభుత్వ పోటీ పరీక్షల ప్రిపేర్ అయింది. ఈ ఏడాది విడుదలైన టీజీటీ గురుకుల ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ ఫలితాల్లో ఏజీటీగా ఉద్యోగం సాధించి బుధవారం హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడి యంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంది. పేదరికం జయించి రెండు ఉద్యోగాలు సాధించిన నవత తనకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు, తన భర్త అనిల్ సహకారంతో ఈ రెండు ఉద్యోగాలను సాధించానని తెలిపారు. కాగా నవతను, బంధువులు కుటుంబ సభ్యులు అభినందంచారు.

నేతాజీ యువజన సంఘం మైలారం అధ్యక్షుడిగా ప్రశాంత్

నవతెలంగాణ-గణపురం



నేతాజీ యువజన సంఘం గణపురం మండలం మైలారం గ్రామ అధ్యక్షుడిగా పబ్బ ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మైలారం గ్రామంలోసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గొండ అశోక్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల బిక్షపతి, సహాయ కార్యదర్శిగా ముత్యాల అఖిల్, కోశాధికారిగా చిలుక రాజకుమార్, కార్యవర్గ సభ్యులుగా భార్గ వచారి, మేడిద హరీష్, కండె సదయ్య గోపరాజు అఖిల్, భూక్య దేవేం దర్, దేశిని అజయ్, ముఖ్య సలహాదారులుగా బైరగాని కుమార స్వామి, గొండ రాజ సమ్మయ్య, గోవిందం, వెంకటరమణ, కండె రవిని ఎన్నుకున్నారు.



'సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి'

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి అయినట్టు గ్రామ కార్యదర్శి కల్పన తెలిపారు. మంగళవారం మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఎర్ర చెరువులో బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించారు. అక్కడ మట్టి ఇతర వస్తువులను తొలగించి లైటింగ్ ఏర్పాటు చేశారు.



కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంను ఓస్‌డీ, డీఎస్పీ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓఎస్‌డి బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆలయంలో వారికి ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ శేష వస్త్రాలు అందజేయగా అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించారు. వారి వెంట మహదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి ఉన్నారు.

సరస్వతీ ఆలయంలో ప్రత్యేక పూజలు,

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, చేశారు. చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేప ట్టారు. అనంతరం పలకలు, బలపాలు, పెన్నులు, బుక్స్ వితరణ చేశా రు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీని వాస్, మాజీ సర్పంచ్ మెంగాని మాధవి, మాజీ ధర్మకర్తలు అశోక్ మాజీ డైరెక్టర్లు కామిడి రామ్‌రెడ్డి, అడప సమ్మయ్య, కాళేశ్వరం గ్రామ స్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల గౌడ సంఘం నూతన అధ్యక్షులు గా బుర్ర లక్ష్మణ్‌గౌడ్ ఎన్నికయ్యారు. బుధ వారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్‌కు అభినందనలు తెలిపారు. గౌడ సంఘం బలోపేతానికి తనవంతు స హాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ , బీసీసెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు, మాజీ ఎంపీటీసీ సర్వ శరత్, గౌడ సంఘం డైరెక్టర్ బుర్ర రాజకుమార్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో డాక్టర్ రిత్విక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు జిల్లాగా ఏర్పడడంతో రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు ఇక్కడ జీవిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సౌకర్యార్థం ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నప్పటికీ అన్ని వసతులతో దేవ్ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో అందించాలని సూచించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ రిత్విక్ శ్రీజ దంపతులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీజ, భరత్, అనూష, సంధ్య పీఆర్ఓ నీలకంఠంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం

- జిల్లా వ్యాప్తంగా పోలీస్, ఎక్సైజ్ అధికారుల దాడులు

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం జిల్లాలో గుడుంబా స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఉక్కుపాదం మోపి ఏక కాలంలో దాడులు నిర్వహించారు. 2320 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంతో పాటు, 124 లీటర్ల గుడుంబా పట్టుబడింది. గుడుంబా తయారీకి ఉపయోగించే వివిధ పాత్రలను స్వాధీనం చేసుకున్నారు. 13 కేసులు నమోదు చేసి 18 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ -పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ... అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా వల్ల అనేక నష్టాలు ఉన్నాయని తెలిపారు. అనారోగ్యం సంభవించడంతోపాటు, ప్రాణాలు పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు గుడుంబా స్థావరాల వివరాలు, తయారీదారుల సమాచారం పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు తెలపాలని అన్నారు. ప్రభుత్వం గుడుంబా విషయంలో కఠినంగా ఉందని, గుడుంబా నిర్మూలనకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. చిట్యాల, భూపాలపల్లి, కాటారం సీఐలు మల్లేష్, నరేష్‌కుమార్, ఎక్సైజ్ అధికారులు, రమ్యారెడ్డి, రాజ సమ్మయ్య కిష్టయ్య, షేక్ రబ్బానీ, పోలిస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని బస్వరాజుపల్లి. గ్రామంలో బుధవారం పోలీసులు, ములుగు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేపట్టారు. ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. బసవరాజుపల్లి గ్రామానికి చెందిన బానోతులక్ష్మి వద్ద 10 లీటర్ల గుడుంబా, గుగులోతు వసంత వద్ద పది లీటర్ల గుడుంబా, 500 లీటర్ల గుడుంబా తయారీ పానకం ధ్వంసం చేశారు. గుడుంబా ను సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రేఖ అశోక్, ఎక్సైజ్ ఎస్ఐ లింగగౌడ్ తెలిపారు.

సూరారంలో ...

మహదేవపూర్ : మహదేవపూర్ మండల పరిధి సూరారం గ్రా మంలో పోలిస్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో బుధ వారం దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన సంతోషపు మాయ ఇంటి వద్ద 10 లీటర్ల గుడుంబా గుర్తించి స్వాధీనం చేసుకుని సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు పోలీ సులు తెలిపారు. నిషేధిత గుడుంబా విక్రయించిన తయారుచేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై పవన్‌కుమార్, ఎక్సైజ్‌శాఖ అధికా రులు, సివిల్ డిస్ట్రిక్ట్ పోలీసులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఆకస్మిక తనిఖీ..

టేకుమట్ల : భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కరే ఆదేశాల మేరకు బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది కలిసి వెలిశాల గ్రామంలో ఆకస్మికంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. అందే నరసమ్మ ఇంట్లో 5లీటర్ల గుడుంబా అలాగే అచ్చే లక్ష్మి ఇంట్లో 5లీటర్ల గుడుంబా లభించిందని, వీరిద్దరిపై కేసులు నమోదు చేసినట్లు టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ తెలిపారు.





బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామంలో బుధవారం బతుకమ్మ విగ్రహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఉత్సాహంగా ఆడే బతుకమ్మ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో ఆడి నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మను నిమజ్జనం చేస్తారన్నారు. అలాంటి బతుకమ్మను గ్రామాల్లో మహిళలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



మిర్చి పంటలను ఉద్యాన శాఖాధికారి పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల

మిర్చి పంటలు మొక్క దశలోనే చీడపీడ లపట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి జిల్లా ఉద్యాన శాఖాధికారి సంజీవరావు రైతులకు తగు సూచనలు చేశారు. బుధవారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పంటపై పలు సూచనలు చేశారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రైతు గుర్రం రవి మిర్చి తోటను సందర్శించారు. మిరప తోట మొక్క దశలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి వివరించారు. వేరు నల్లి, తెల్ల దోమ తదితర చీడపీడల నుంచి బయటపడేందుకు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పసుపు రైతు గొడుగు శ్రీనివాస్ వేసిన పసుపు పంట క్షేత్రాన్ని పరిశీలించారు. పసుపు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయన వెంట రైతులు కంచర్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

35క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అక్రమంగా తరలిస్తున్న ముప్పై ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం బుధవారం పట్టుకున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. కొంపెల్లి నుండి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే విశ్వాసనీయ మేరకు కొంపల్లి క్రాస్ వద్ద ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో పిడిఎస్ రైస్ అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకున్నారు. గణపురం మండలం చెల్పూరుకు చెందిన బియ్యం వ్యాపారి కొండపల్లి సురేష్(24)ను అదుపులోకి తీసుకుని విచారించారు. సురేష్, పెద్దాపూర్‌కు చెందిన ముంజాల రాకేష్ కలిసి కొంతకాలంగా రేషన్‌బియ్యం వ్యాపారం చేస్తున్నారని, ఇందులో భాగంగా కొంపల్లి గ్రామంలో పీడీఎస్ బియ్యం సేకరించి చెల్పూర్‌కు తీసుకు వెళుండగా కొంపల్లి వద్ద పట్టుబడ్డట్టు సీఐ తెలిపారు. పట్టుకున్న బియ్యం, వాహనాన్ని సీజ్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : రాజేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అధికారులు తనకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వ హాస్పిటల్ క్యాంటీన్ నిర్వహకుడు కప్పల రాజేష్ వేడుకున్నాడు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి సూపరిం టెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశాడు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంలో అప్పుడు ఉన్న కలెక్టర్ ఆర్డీవో తహసీల్దార్ సిఫారసు మేరకు ఆస్పత్రిలో కరోనా ఫస్ట్, సెకండ్ వేవ్ లలో క్వారంటైన్‌లో ఉన్న సుమారు 1000మంది కరోనా బాధితులకు ప్రాణాలను పణంగా పెట్టి చేసిన సేవలను గుర్తించారని అన్నారు. తనకు డైట్ కాంట్రాక్ట్ ద్వారా ప్రభుత్వ క్యాంటీన్ ఇచ్చి ఉపాధి కల్పిం చారని అన్నారు. ప్రస్తుతం ఉన్న అధికారులు ప్రభుత్వం చేపట్టిన మహిళా క్యాంటీన్ల ద్వారా మహిళా సంఘాలకు కేటాయించామని తనను ఖాళీ చేయాలని చెప్పి నోటీసులు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాలలో పనిచేస్తున్న తన తల్లి, సోదరీమణులకు కేటాయించి తనను తన కుటుంబానికి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్క రించాలని వేడుకున్నాడు.



కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయ అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నదిలో వ్యర్దాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికలు నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుద్ధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం, యాత్రికుల సౌకర్య కేంద్రం త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి ఒడ్డున సందర్శకులు దుస్తులు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన గదులు ఏర్పాటుతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులభ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం మార్మోగల్ మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కొరకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాసిస్త్యాన్ని కాపాడేందుకు దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే తెలియ చేయు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. లైటింగ్, తాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శాశ్వత మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. రానున్న జనవరి వరకు 100 గదుల సత్రం పూర్తి చేయాలని ఆదేశించారు. సైడ్ డ్రైన్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదం ద్వారా ఫర్నీచర్ కొనుగోలు చేయకున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్, ఆర్ఓ ప్లాంటు, బయో మరుగు దొడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. కాళేశ్వరం వచ్చే ప్రజలు ఎక్కడి నుండైనా రూములు బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తేవాలని దేవస్థానం ఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, సీపీఓ బాబూరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, దేవస్థానం ఈఓ మారుతి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీ ఢీకొట్టి వ్యక్తి మృతి



అనాధలైన ముగ్గురు చిన్నారులు

అతివేగం, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలు అదుపు చేయడంలో అధికారులు విఫలం

న్యాయం చేయాలని మృతదేహంతో రోడ్డుపై ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి నుంచి నిత్యం బొగ్గు రవాణా చేస్తున్న లారీలు అడ్డు అదుపు లేకుండా అతివేగం,ఓవర్ లోడ్ తో వెళ్లడం ద్వారా రోడ్లు అడుగడుగునా ధ్వంసం కావడమే కాక మనుషుల, మూగజీవాల ప్రాణాలు సైతం గాల్లో కలుస్తున్న పరిస్థితి. బొగ్గు టిప్పర్ల వేగానికి గతంలో మల్లారం, తాడిచెర్ల, రావుపల్లి గ్రామాల్లో పదుల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడి, పలువురికి ప్రమాదాలైన సంఘటనలు కోకొల్లలు. ఇన్ని ప్రమాదాలు జరిగినా సంబంధించిన అధికారులు మామూళ్లకు తలొగ్గుతున్నారే తప్పా ఏనాడు బొగ్గు లారీలపై నిఘా పెట్టి తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు. ఈ సంఘటనలు మరువకముందే మంగళవారం రాత్రి 10 గంటలకు బొగ్గులారీ అతి వేగంతో మల్లారం ఉరచేరువు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో గొడిసెల శ్రీకాంత్ (35) అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మృతుని స్వగ్రామం పెంచికల్ పేట. అతను ఓసిపిలో మూడేళ్ళుగా సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ తాడిచెర్లలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం విధులు ముగించుకొని అత్తగారి ఇల్లు చిన్నతూండ్ల గ్రామానికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో మృతుని ముగ్గురు ఐదేళ్ల లోపు చిన్నారులు, భార్య సౌందర్య అనాథలయ్యారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి న్యాయం చేయాలని బుధవారం మృతదేహంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తాడిచెర్ల-కొయ్యూర్ రోడ్డుపై ఆందోళన చేపట్టి, బైఠాయించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఆందోళన గత 24 గంటల నుంచి కొనసాగడంతో బొగ్గు రవాణా నిలిచిపోయింది.

హైదరాబాద్‌కు తరలిన డీయస్సీ అభ్యర్థులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



డీఎస్సీ- 2024లో ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు సీఎం చేతుల మీదుగా అందుకునేందుకు హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు.జిల్లాలో డీయస్సీలో ఎంపికైన 199మంది అభ్యర్థులు నియామక పత్రాలను స్వీకరించేందుకుగాను హైదరాబాద్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసారు. ఆ బస్సులను ఉదయం జనగామకలెక్టరేట్ వద్ద డీఈవో కె.రాము జెండా ఊపి ఎంపికైన అభ్యర్థులను తరలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు శ్రీధర్, శ్రీనివాస్, గౌసియా బేగం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కుంచించుకుపోతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని విద్యాపరిరక్షణ కమిటీ జనగామ జిల్లా శాఖ నాయకులు బి.లక్ష్మయ్య, ఇప్ప రాంరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టీపీటీఎఫ్ భవన్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో విద్యా పరిరక్షణ కమిటి కరపత్రాన్ని విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల మూసివేతకు దోహదపడే ప్రభుత్వ ఉత్తర్వు నెం.25ను అమలు చేయరాదన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 వేల పాఠశాలను పట్టించుకోకుండాఇంటెగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూళ్లని విద్యారంగంలో మరో అంతరాలదొంతరకు పూనుకోవడం సరికాదన్నారు. ఈ నెల 20న విద్యా పరిరక్షణ కమిటి ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాల నాయకులతో ఏర్పాటు చేస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్, జిల్లానాయకులు నాగులరాజు, చొక్కయ్య నాగెందర్, అంతుషావలి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడు తిరుమలేశ్‌కు ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-జనగామ



ఉగాండాలో సెక్యూరిటీ గార్డు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన జనగామ గిర్నిగడ్డకు చెందిన ఇటిక్యాల తిరుమలేశ్ (41) భౌతికకాయానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుధవారం పట్టణంలో మృతుని నివాసంలో కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తిరుమలేశ్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు. తిరుమలేశ్ పిల్లల చదువు కోసం అవసరం అయితే పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీఇచ్చి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, ముస్త్యల చందర్, బీఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్ కుమార్, మసి ఉర్ రహమాన్, ఉల్లెంగుల సందీప్, రాజుకుమార్, మునిగే రవి, పానుగంటి మల్లయ్యలు పాల్గొన్నారు.

మేకల మంద అపహరణ

నవతెలంగాణ-జనగామ

పట్టణ కేంద్రంలో 23 వ వార్డు బీరప్ప, మల్లన్న గుడి ఏరియా లో కెమిడి లక్ష్మయ్యకు చెందిన 30 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితుడు లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం తెల్లవారుజామున సుమారు 4 నుండి 5గంటల మధ్య మేకల దొడ్డిలో నుంచి మేకలను తరలించారు. చోరీకి గురైన మేకల విలువ రూ.4 లక్షల వరకు ఉంటుందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించా రు. బాధిత కుటుంబాన్ని జీఎంపీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం, జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాం ప్రసాద్‌లు మేకల దొడ్డిని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మేకలమంద అపహరణతో గొర్రెలకాపరులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎస్ఐకి కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హమీద్‌ను కాంగ్రెస్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో మండల నాయకులు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, ఆముదల మల్లారెడ్డి, దిడిగా రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు,గణపురం నాగేష్, చింతల కర్ణాకర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు లేనట్టేనా ?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్రంలో అత్యంత సంప్రదాయబద్ధంగా తెలంగాణ ప్రజలు జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గత ప్రభుత్వం హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన సర్కార్ తెలంగాణలోని పండుగలన్నింటిలో అత్యంత ముఖ్యమైన పండుగకు ప్రతీ ఏడాది సాంప్రదాయబద్ధంగా ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలు ఇవ్వకపోవడంతో మహిళల్లో నిరాశ వ్యక్తమవుతుందని చర్చించుకుంటున్నారు.

సవటకుంటను పరిశీలించిన ఎస్ఐ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని సిద్దిపేటరోడ్డులో గల సవటకుంటను ఎస్ఐ ఎస్‌కే.హమీద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. బతుకమ్మలతో వస్తున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ సిబ్బంది చూసుకోవాలన్నారు. మహిళలు కుంటలో దిగకుండా సిబ్బంది బతుకమ్మలను కుంటలో వేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. వీరి వెంట సిబ్బంది అనిల్, జమాల్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్పోర్ట్స్‌అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ అలంకరణ ఉత్తమంగా చేసిన మహిళలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేస్తున్నట్లు అధ్యక్షులు అక్కనపల్లి అంజయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటున్న మహిళలు తీసుకువచ్చే బతుకమ్మల్లో ఆకర్షణీయంగా అలంకరించిన వారిని గుర్తించి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పెసరు సారయ్య, ఉబ్బని మల్లేశం, రాజు, ప్రభాకర్ గోలి రాజశేఖర్, శేఖర్, డాబర్ రమేష్, ఎండి.యాకుబ్‌పాషా, రాజేష్, రజాక్,పవన్,సాయి, సభ్యులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



దేవిశరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని తాటికొండ, శివునిపల్లిలో బుధవారం కనకదుర్గా పర మే శ్వరి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పురోహితులు వినయ్ శర్మ, జీడికంటి వరుణాచార్యులు అమ్మవారికి పంచామృత అభిషేకం, అర్చన, నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి, శ్రీ సరస్వతి దేవిమూల మంత్రయాగం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు.అనంతరం పిల్లలచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పండుగ రాజేశ్వర్, పండుగ బుచ్చయ్య, పండుగ కనక య్య, పర్శ రాజు, అక్కెనపె ల్లి రాములు, ఎడమ నాగ రాజు, పండుగ రవి, పండుగ ఉప్పలయ్య, దామెర రాంబాబు, పోలు వికాస్, పండుగ సత్తయ్య, మావురపు రాజశేఖర్, వెంకటయ్య, నారబోయిన గోపాల్, పండుగ సుధాకర్, ముగుదుంపురం కిశోర్‌కుమార్ భక్తులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

నవతెలంగాణ-బచ్చన్నపేట



ధరణి దరఖాస్తులు, కోర్టు కేసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఆవరణను పరిశీలిస్తూ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కోర్టు పరిధిలోని వివిధకేసులను, ధరణి స్లాట్ బుకిం గ్‌ల వివరాలను అడిగితెలుసుకున్నారు. కోర్టు కేసులను పరిశీలిస్తూ లోకాయుక్త, భూ సంబంధిత కేసుల వివరాలను, భూ సర్వేలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై కలెక్టర్ ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలుసూచనలు, సలహాలు చేస్తూ త్వరితగతిన ముగించాలన్నారు. ధరణి స్లాట్‌లను పెండింగ్‌లో ఉంచరాదని, వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, తహసిల్దార్ మహిపాల్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాటలతో కాలం గడుపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**



నవతెలంగాణ-లింగాలఘణపురం

మాటలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలం గడుపుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి మండిపడ్డారు. బుధవారం మండలంలోని కుందారంలో సీపీఐ(ఎం) పార్టీ జెండాను మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ (ఎం)శాఖ సమావేశం చింతఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు, కొత్తపెన్షన్లు మంజూరు చేయాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సరుకులు కొనుగోలు చేయలేక పండుగపూట పస్తులుండే దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకురూ.2లక్షలవరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయకపోగా కొత్తరుణాలను కూడా అందించడం లేదన్నారు. అర్ధరహిత నిబంధనలతో రుణమాఫీకాక రైతులు వ్యవసాయ, బ్యాంకు అధికారులచుట్టూ నేటికీ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. మండలంలోని దేవాదుల కాలువల ద్వారా చెరువులు కుంటలునింపి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కుందారం సీపీఐ(ఎం)శాఖ నూతనకార్యదర్శిగా పాలమాకుల యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం, పాలమాకుల యాదగిరి,పాలమాకులలక్ష్మి, పాలమాకుల చంద్రయ్య, ఓరుగంటి యాకమ్మ, అంతగాల్ల ఎల్లమ్మ, సెండేటి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ స్ఫూర్తితో ఇండ్లస్థలాలు సాధించుకుంటాం

- **మల్లుస్వరాజ్యం కాలనీలో బతుకమ్మ సంబరాలు**
- **సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచువిజేందర్**

నవతెలంగాణ-బచ్చన్నపేట

బతుకమ్మ స్ఫూర్తితో ఇండ్ల స్థలాలు సాధించుకుంటామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచువిజేందర్ అన్నారు. మండలంలోని గోపాల్ నగర్ గ్రామ పంచాయతీ పరిధి మల్లుస్వరాజ్యంకాలనీలో గుడిసెవాసులు, నిరుపేదలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, బ్రతకనిద్దాం ఎదగనిద్దాం అని అన్నారు. ఈ దేశంలో ప్రతి 10 నిమిషాలకు ఒకసారిఆడపిల్లలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎక్కువగా అఘాయిత్యాలు చోటుచేసుకుంటు న్నాయన్నారు. మహిళలపై అఘాయిత్యాలు,దాడులు చేసినవారిని శిక్షించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కులాలకతీతంగా



ఐక్యతను చాటుతూ జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు, బాలరాజు , కర్ణాకర్, ఇంజ ఎల్లయ్య, కనకయ్య, నరసింహస్వామి, రవి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

- **సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్**



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గుర్రం వెంకటనర్సు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఆరుగ్యారెంటీల పథకాలను అమలు చేస్తామని, పూర్తి స్థాయిలో చేయలేదని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లుకట్టించాలని కోరారు. గ్రామంలో రోడ్లు గుంతలమయంగా మారాయని, తక్షణమే రోడ్లకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శివునిపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా భూశెట్టి రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు అమరాజు బాబు, మర్రి సతీష్, భూశెట్టి రాంబాబు, నక్క భగత్, గుర్రం రాజు, కుమార్, చిలివెరు రాజు, ఎల్లయ్య, కోల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల అస్తిత్వానికి ప్రతీక పూలపండగ

- **పూలనే దేవతగా కొలిచే కళాత్మకమైన సాంప్రదాయం**
- **నేడు సద్దుల బతుకమ్మ**
- **ఉత్సవాలకు ముస్తాబైన మైదానాలు**
- **మహిళలకు ఎమ్మెల్యే సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు**

నవతెలంగాణ-పాలకుర్తి

ఆడపడుచుల అస్తిత్వానికి తెలంగాణలో బతుకమ్మ పూల పండుగ ప్రత్యేకతగా నిలిచింది. ప్రాచీనకాలం నుండి అమ్మ దేవతల ఆరాధన బతుకమ్మగా నిలిచింది. ప్రకృతిని ఆరాధించడం మన సాంప్రదాయం. భాద్రపద మాసం మహాలయ అమావాస్య నుంచి మొదలై 9రోజులపాటు జరుపుకునే అతిపెద్ద పండగ బతుకమ్మ. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరిరోజు అష్టమి తిథి నాడు సద్దుల బతుకమ్మ వరకు నిత్యం ఆడబిడ్డగా పూజించే పూల పండగ ఇది.

పూల పండగ...

సాధారణంగా దేవుడిని అందరూ పూలతో పూజిస్తారు. కానీ పూలనే దేవతగా కొలిచే కళాత్మకమైన సాంప్రదాయం మనది. తంగేడు, గునుగు, కట్లరుద్రాక్ష, బంతి, చామంతి, గులాబీ, గుమ్మడిలాంటి ఔషధగుణాలు ఎన్నింటిలో తమలో నింపుకున్న పువ్వులు ఆడపడుచులు అందమైన ఆకృతిని సంతరించుకొని బతుకమ్మగా వెలుస్తాయి. రంగురంగుల పూలు యంత్రాలుగా అలంకరించబడి దేవతగా రూపుదిద్దుకుంటాయి. బతుకమ్మ బతుకునిచ్చే గౌరమ్మగాసేయువ సాంప్రదాయంలోని సిరులిచ్చే శ్రీలక్ష్మీగా వైష్ణవ సాంప్రదాయంలో కొనసాగుతూ తెలంగాణలోని ప్రతీగడపలో ఆడబిడ్డగా గౌరవిస్తారు. బతుకమ్మ పండుగను 9 రోజులపాటు ఆరాధిస్తారు. మేదరి సిబ్బుని తెచ్చి, తంగేడు పూలబవంతిని గట్టి, గునుగు పూల మెట్లను పెట్టి మీదింటిలో కొలువైన పసుపు గౌరమ్మను శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ నిత్యమై తోచున్న గౌరమ్మ అనుకో ముగ్గురమ్మల మూలపుటమ్మగా కొలవడం మన సంస్కృతి సాంప్రదాయమే. వర్షాకాలంలో చక్కనివర్షాలతో నిండి కలకలలాడే చెరువులు మనకు పంటసిరులు అందిస్తాయి. చెరువుల్లో పూల బతుకమ్మ చేసి నీరాజనాలు అర్పిస్తారు. బతుకమ్మను పేర్చే పూలల్లో ఔషధ గుణాలు ఉండటం వలన చెరువులు శుద్ధికూడా అవుతాయి. పండుగ సందర్భంలో ఆరోగ్యాన్ని ఇచ్చే రకరకాల పిండివంటలు కూడా ఈ బతుకమ్మ పండుగ ప్రత్యేకత. పల్లీలు, నువ్వులు, బెల్లం, బియ్యం వీటితో తయారు చేసే ప్రత్యేక పిండివంటలు సత్తుపిండి మొదలగు తినుబండారాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని తీసుకొస్తాయి. బతుకమ్మ నాడు పాడే పాటలల్లో మానవ జీవితపు ఘట్టాలను జోడిస్తూ ఇద్దరక్క చెల్లెళ్ల కోల్ ఒక్కరికిచ్చే కోల్, ఒక్కడే మాయన్నా కాల్, వచ్చన్న పోడూ కోల్ అంటూ పుట్టింటి మమకారాన్ని చాటుకుంటే, పెద్దోడా పెరిమాళ్ల ఉయ్యాలో చెల్లెను తీసుకురా పోరా ఉయ్యాలో అంటూ ఆడబిడ్డను ఇంటికి తీసుకొచ్చుకోవాలని ఆనవాయితీని తెలుపుతారు. అత్తమామల కుటుంబంలోని వారితో మెలిగే పద్ధతులు ఆరోగ్యపంమైన విషయాలను జోడించి బతుకమ్మపాటలు పాడుతారు.

ఒకటో మాసం నెలలగర్భిణీ ఏమి కోరినాదే చెలియా, ఏమి కోరి నాదే అంటూ గర్భం దాల్చిన స్త్రీ మూర్తికి తీర్చాల్సిన కోరికలను తెలియజేస్తూ పాడే పాటలు సాంప్రదాయాన్ని పరిచయం చేయడంతోపాటు బాధ్యతలు తెలిసి వ్యవహరించాలి అనే విషయాలను తెలియజేస్తాయి. త్యాగం, ఆనందం, అందం, ఆరోగ్యం అ





న్నింటి మిశ్రమమే బతుకమ్మ పండుగ. ముఖ్యంగా ఆడపడుచులు తమ పుట్టింటి వారి ఇంటికి తప్పనిసరిగా వచ్చే ఈ పండుగ కోసం సంవత్సరమంతా ఎదురు చూస్తూ ఉంటారు. అలా చూసేవారు ఇప్పటికీ ఉన్నారంటే నమ్మక తప్పదు. బతుకునిచ్చే అమ్మబతుకమ్మ పండుగలు, సాంప్రదాయాలు ఇలాగే కొనసాగుతూ మనుషుల మధ్యన అనుబంధాలను లోటు లేకుండా ఉండేందుకే బతుకమ్మ పండుగ దోహదపడుతుంది. మహిళల అస్తిత్వానికి బతుకమ్మ పండుగ కొనసాగుతున్నప్పటికీ నేటి పరిస్థితుల్లో కాలానికి అనుగుణంగా బతుకమ్మ పాటలు కాలగర్భంలో కలిసిపోవడంతో బతుకమ్మ పాటలతో సంబంధం లేని డీజే పాటలపై మహిళలు దృష్టిపెడుతున్నారు.సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు మహిళల అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు చైతన్యం కావలసిన అవసరం ఉంది.

బతుకమ్మ ఉత్సవాలకు మైదానాలు ముస్తాబు

పూలపండుగలో భాగంగా నేడు సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని మండలంలోని చెరువుగట్ల సమీపంలో మైదానాలు బతుకమ్మ ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మైదానాల వద్ద రంగులు విద్యుత్ దీపాల కాంతులను ఏర్పాటు చేశారు.

మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మహిళలు రంగురంగు పూలతో సద్దులబతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలందరికీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.రాజకీయాలకతీతంగా బతుకమ్మ వేడుకలను జరుపుకునే గొప్ప సాంప్రదాయం తెలంగాణలో ఉందని మహిళలందరూ సద్దుల బతుక మ్మ వేడుకల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి

- **టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్**



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రంజిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన నియామకాలు అతితక్కువ సమయంలో పూర్తిచేయడాన్ని స్వాగతిస్తున్నామని, విద్యారంగానికి ఇదో మంచిపరిణామమన్నారు. అదేసందర్భంలో ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న పెండింగ్ డీఎలను ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, యాదవరెడ్డి, శ్రీహరి,కృష్ణ, వెంకటేష్, వెంకటరమణ, మండలాల బాధ్యులు కనకయ్య, ఆగయ్య, ఉప్పలయ్య,బాలకిషన్, శ్రీనివాస్,జంపయ్య, నర్సయ్య, నర్సింహులు, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బతుకమ్మ కుంటలో బతుకమ్మ పండుగ

- **ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్**

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో నేడు స ద్దుల బతుకమ్మ సంబరాలను ని ర్వహించనున్నారు. పట్టణ ప్రజ లందరూ ఇక్కడే బతుకమ్మ సంబ రాలను నిర్వహించుకోనుండటంతో జనగామ మున్సిపల్ కార్మికులు పారిశుధ్య పనులను నిర్వహించారు. పండగనిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలకు బతుకమ్మ కుంట, నాగులకుంటవద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్ల తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు చైర్‌పర్సన్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

సంప్రదాయ విద్యతోపాటు వృత్తి విద్య అవసరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంప్రదాయ విద్యతోపాటు, వృత్తివిద్య కూడా అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన విద్యావిధానంప్రాధాన్యతలో భాగంగా మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసించే 20మంది విద్యార్థులకు వివిధ టీసేవా, మీసేవా, బ్యూటీ పార్లర్ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో10రోజులపాటు వృత్తివిద్యపై వృత్యంతర శిక్షణనిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, వాటిలో ఎదురయ్యే వివిధ సమస్యలు, పరిష్కారాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు టీసేవ నిర్వాహకులు కుమారస్వామి చెప్పారు.బ్యూటీ, వెల్‌నెస్ విద్యార్థులకు నేటి ఫ్యాషన్‌రంగంలో వస్తున్న మార్పులు, ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ సాంబశివరావు, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాభ్యాసం అందరికీ అనివార్యం

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆరోగ్యాన్ని కోరుకునే స్త్రీ, పురుషులందరూ యోగాభ్యాసం అనివార్యంగా అభ్యసించాలని యోగా గురుజి నారాయణస్వామి అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూరు దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో వారం రోజులపాటు ఆయన శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యోగాభ్యాసం చేయ డం వల్ల విద్యార్థులకు చదువుల పట్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుదల తదితర ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు.

తహసిల్దార్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల తహసిల్దార్ రవీందర్‌ని మాజీ సర్పంచ్ బొల్లంపల్లి నాగేందర్, మాజీ వై స్ ఎంపీపీ గవ్వలమల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్లు వేమల్ల కృష్ణారెడ్డి, గొలుసుల శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అంగరంగ వైభవంగా సామూహిక కుమారి పూజలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో గత ఏడు రోజులపాటుగా నిర్విఘ్నంగా నిర్వహించబడుతు న్నటువంటి దేవీ నవరాత్రుల్లో భాగంగా బుధవారం చిన్నారులకు కుమారి పూజాకార్యక్రమాలు వేదపండి తులు దత్తుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు.

వ్యాయామ ఉపాధ్యాయుడుగా పేద రైతుబిడ్డ

నవతెలంగాణ-జఫర్‌గడ్



ప్రభుత్వం 2017లో నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో పేద రైతుబిడ్డ విజయం సాధించి వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఎన్నికయ్యారు. జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన పేదరైతు సముద్రాల సోమయ్య, ఉప్పలమ్మ దంపతుల ముగ్గురు కుమారుల్లో రెండవవాడైన సముద్రాల సోమనర్సయ్య చదువు, క్రీడలపై ఎంతో ఆసక్తిఉండేది. చాలీచాలని ఆదాయంతో ఎన్నిఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సోమనర్సయ్యను తల్లిదండ్రులు చదివించారు. గురువుల సూచన, స్నేహితుల సలహాలు ప్రోత్సాహంతో ఉన్నత చదువులు అభ్యసించాడు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్న కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ కళ్యాణ్ సూచనతో క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఆయన సూచన మేరకు బీపీఇడి, ఎంపిఇడి, పీహెచ్‌డీ పూర్తి చేశాడు. ప్రభుత్వం గురుకుల సొసైటీలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల భర్తీకి హాజరయ్యారు. కోర్టు కేసు అనంతరం ఇటీవల ఫలితాలు ప్రకటించడంతో గురుకుల మైనార్టీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఎంపికై నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సోమనర్సయ్య గురువైన డాక్టర్ కళ్యాణ్ , ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి,తల్లిదండ్రులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.



పిల్లలను చైతన్య పరచాలి

జువైనల్ హోంను సందర్శించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలిసి తెలియనీ వయసులో జువైనల్ హోంకు చేరిన పిల్లలను చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ పట్టణంలోని జువైనల్ హోం, ఇందిరానగర్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడీ సెంటర్, ఎబీసీ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జువైనల్ హోంలో ఉన్న అనాథ పిల్లలు, ఇంటినుండి పారిపోయినవారు, మాదక ద్రవ్యాలకు బానిసలైన పిల్లలు, చిన్న చిన్న కేసులలో ఉన్న బాల నేరస్తులు (11) మంది పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హోం నుండి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో ఎలా ఉండాలనే విషయంపై పిల్లలకు అన్ని విధాల చైతన్యపరిచి, వృత్తివిద్యాకోర్సులలో శిక్షణ ఇవ్వాలని సూపరింటెండెంట్ కృష్ణవేణి, సునీల్ బాబులను ఆదేశించారు. మున్సిపల్ పరిధి శనిగపురం ఒకటవ వార్డులో ఉన్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఎబీసీ)ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరానగర్ లోని హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఆదేశించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ, ఆశ, ఎఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, సునీల్ బాబు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

వరి పంట పొట్ట దశలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

వ్యవసాయాధికారి కావటి రామారావు

పంటల పరిశీలన

నవతెలంగాణ-గార్ల:



ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని ఈ పరిస్థితుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో బుధవారం వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరులో ఆకు ముడుత కాండం తొలిచే పురుగు ఆశించిందని, వీటి నివారణకు చిరు పొట్ట దశలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్-50, ఒక ఎకరానికి 400 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని సూచించారు. సుడి దోమ నివారణకు డైనో ట్రైఫ్యూరాన్ 80 గ్రాములు మొక్కలు మొదళ్ల తడిసేలా పిచికారి చేయాలని, అగ్గి తెగుళ్ళ నివారణకు ఐసోప్రోథమొలిన్ 320 మి.లీ పిచికారి చేసి తెగుళ్ళ నివారించుకోవాలని చెప్పారు. బయో మందులను వాడటం వలన దోమ ఉధృతి అధిక మయ్యే అవకాశం ఉందని చెప్పారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో ఎఈవో మేఘన రైతులు ఉన్నారు.

ఆధారుకార్డుతో ఎరువులను సరఫరా చేయాలి

వ్యవసాయ శాఖ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు

ఎరువుల గోదాం సెంటర్లు తనిఖీ..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్నతో కలిసి కేసముద్రం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్నసరి ఎరువుల గోదాం సెంటర్లు, కేసముద్రం, ధన్నసరి, పెనుగొండ సెంటర్లను తనిఖీ చేసి, ఎరువులకు సంబంధించినటువంటి స్టాక్ రిజిష్టర్లు, ఇన్వాయిస్‌లు, ఈపాస్ మిషన్లు, గోడం పాయింట్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఎరువుల డీలరు, విధిగా స్టాక్ రిజిష్టర్ మేయింటెన్ చేయాలని, స్టాక్ రిజిష్టర్‌తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా మేయింటెన్ చేయాలని కోరారు. రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులను సరఫరా చేయాలని, రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం, సొసైటీ సెంటర్లను గాని, ఎరువుల షాపులను, ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు వచ్చినప్పుడు తప్పకుండా ఆధార్ కార్డు తీసుకువెళ్లి తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా వానాకాలం సీజన్‌కు సరిపోయే విధంగా యూరియా, ఇతర ఎరువుల నిల్వలు, ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో, ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో, డీలర్ షాపుల వద్ద అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ప్రతి డీలరు షాప్‌లో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, ఓ ఫార్మ్ పురుగుమందులు, ఎరువుల లైసెన్స్‌లో పొందుపరచుకోవాలని కోరారు. డీలర్లు ఎవరైనా కొత్తగా గోదాములు తీసుకున్నట్లయితే, అట్టి గోడౌను, ఎరువుల పురుగు మందుల, విత్తన లైసెన్స్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి డీలర్ వద్ద ఉన్నటువంటి ఎరువుల నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు. ఎవరైనా డీలర్ నియవ నిబంధన ఉల్లంఘించినట్లయితే ఎరువుల చట్టం 1985 ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పీఎస్ఎస్ సీఈవో గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సాయి చరణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రావిరాల వరద బాధితులకు చీరలు పంపిణీ

మాజీ సర్పంచ్ వలబోజు రాజసులోచన-వెంకటేశ్వర్లు

250 మందికి రూ.లక్ష 20 వేలు సొంత ఖర్చులతో అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాధితులకు 250 మందికి చీరలు అందజేసినట్లు మదనతుర్తి గ్రామ మాజీ సర్పంచ్ వలబోజు రాజాసులోచన-వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రూ.లక్ష 20వేల విలువగల 250 చీరలను రావిరాల గ్రామ వరద బాధితులకు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదెల యాదవరెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌లతో కలిసి వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రావిరాల గ్రామ చెరువులోకి ప్రక్క గ్రామాల నీరు ఉధృతంగా వచ్చి చెరువులో చేరి గ్రామంలోకి ప్రవేశించి కుటుంబాలలో ఉన్న నిత్యవసర సరుకులు, కొంతమంది వాహనాలు ఆటోలు, బియ్యం, ఉప్పులు, పప్పులు కొట్టుకుపోయాయని, వారిని ఆదుకునేందుకు సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలకు ఒక చీరను అందించేందుకు మదనతుర్తి గ్రామ మాజీ సర్పంచ్ వలబోజురాజ సులోచన-వెంకటేశ్వర్లు సొంత డబ్బులు రూ. లక్ష 50 వేలు వెచ్చించి ఫ్యాక్టరీ నుండి నేరుగా రావిరాల గ్రామానికి తీసుకువచ్చి మహిళలకు బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఒక చీరను అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ నాగరాజు, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ యాలాద్రి, నాయకులు బండపల్లి కృష్ణ, కత్తుల కృష్ణ, కొప్పు శ్రీను, జగ్జీవన్‌రావు ,రేఖ అశోక్, రత్నపురం యాకయ్య, జనార్ధన్, మౌలానా, నిదానపల్లి ప్రవీణ్, పిట్టల మురళి, కత్తుల రాము, కత్తుల యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

తండా రవియాదవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాసం షాపింగ్ మాల్‌లో ఓపెనింగ్ సందర్భంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా త్వరగా కోలుకోవాలని పాలకుర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మెట్లు మోకాళ్లపై ప్రదక్షణ చేసిన కాంగ్రెస్ నాయకుడు తండా రవి యాదవ్‌ని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి బుధవారం అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన మీరు పూజ ఎలా చేసినా పుణ్యం పుణ్యానికి ఝాన్సీరెడ్డి త్వరగానే కోలుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో హనుమాన్ల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్‌యాదవ్, ఎస్టీ సేల్ అధ్యక్షులు జాటోత్ రవి, యువజన నాయకులు అభిరామ్‌నాయక్, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ఎల్ఆర్ఎస్, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

ఎబీసీ సెంటర్ కార్యకలాపాలు నిర్వహించాలి

సమీక్ష సమావేశంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని 100 శాతం పన్నులు వసూలు చేయా లని, ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులను పరిశీలించి పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని పురపాలక సంఘాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న, అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని, ఏబిసి సెంటర్ పరిధిలలో క్లినిక్‌లను నిర్వహి ంచాలని, ఎల్ఆర్ఎస్, ల్యాండ్ రెగ్యుల రైజేషన్ స్కీంలో దరఖాస్తు చేసుకున్న దరఖా స్తుదారులను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు, ఇంటి పన్ను, ట్రెండ్ లైసెన్స్ , వాణిజ్యపు పన్ను తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వంద శాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఈ ఉపేందర్, డీటీపీసీ సాయిరాం, పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతరావు నగర్ శాఖ రెండవ మహాసభ ఆకుల వెంకట్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు చింతల భిక్షపతి ఎగరవేశారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పేదలకు గృహ నిర్మాణ పథకం, వితంతువులు, వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్, దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. వెంటనే హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సంతాప తీర్మానాన్ని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు హేమానాయక్ ప్రవేశపెట్టాడు. ముగింపు ఉపన్యాసం అల్లి శ్రీనివాసరెడ్డి ఇచ్చారు. నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా తేలూరు వీరభద్రం. సహాయ కార్యదర్శిగా పాలకొండ రజితలను. ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో లింగోజు బ్రహ్మ చారి. మల్లం వెంకటస్వామి. బూరుగుగట్ల వెంకన్న. గంధసిరి శ్రీనివాస్ బానోతు ఝాన్సీ తూము జ్యోతి. తేలూరి దుర్గమ్మ. .శేషం చిన్న శివరాత్రి సంతోష్ .తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి..

సూర్నపు సోమయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శికు సభ్యులు

నవతెలంగాణ- మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, భూ పోరాటాలు వర్ధిల్లాలని, భూమి కోసం భుక్తి కోసం ప్రజలు కదిలి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య కోరారు. బుధవారం జమాండ్లపెల్లి శాఖ మహా సభ వెలుకట్టే సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈమహాసభల ప్రారంభ సూచికగా తిరుపతమ్మ జెండాను ఆవిష్కరించారు. ప్రారంభ ఉపన్యాసం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య మాట్లాడారు. రాష్ట్రంలో గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమైనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలను రెండు మూడు మాత్రమే నామమాత్రంగా అమలు చేశారని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ సీపీఐ(ఎం)అనేక భూ పోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలకు సుమారు 3000 మందికి ఇండ్లను ఇచ్చి ఆదుకున్న పార్టీ అని అది కేవలం సీపీఐ(ఎం) పార్టీ భూ పోరాట కేంద్రాలలో భూ పోరాటాలు చేస్తుంటే నాయకులు, గుడిసె వాసులను జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టినా పేద ప్రజలు వేసుకున్న గుడిసెలు దక్కేంతవరకు మడమ తిప్పకుండా పోరాటాలు చేసి దక్కించిన పార్టీ అని అన్నారు. సంతాప తీర్మానం



యముగాని వెంకన్న ప్రవేశ పెట్టారు. కార్యదర్శి నివేదికను కుమ్మరికుంట నాగన్న, తోట శ్రీనివాస్‌లు ప్రవేశపెట్టారు. సభ ముగింపు ఉపన్యాసం సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎందరో కమ్యూనిస్టు యోధులు పేద ప్రజల కోసం నేల కొరగడం జరిగింది భూ పోరాటాలు అని ఆయనన్నారు. ఈకార్యక్రమంలో రాజేశ్వరి లక్ష్మయ్య, ఎల్లమ్మ, కార్తీక్, కవిత, రిటర్న్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి: ఎస్పీ





మరిపెడ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ- మరిపెడ

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అన్నా రు. బుధవారం ఎస్పీ మరిపెడ పోలీసు స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో ఉన్న రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. యస్.హెచ్.ఓ, సిబ్బందితో మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సస్పెక్ట్, హిస్టరీ షీటర్ ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు. అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు లు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు.తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో కాలనీలలో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజను ఉద్యేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురి అవుతున్నవారిలో అధికంగా విద్యావంతులే ఉంటున్నారని తెలిపారు. అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలను దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనట్లైతే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు, జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్న,, అక్రమ రవాణా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్, ఎస్ హెచ్ ఓ బొలగాని సతీష్ గౌడ్, ఎస్సై సంతోష్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సీతాగౌతమి

డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా కొలువు..

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సీత వెంకన్న-వెంకటమ్మల ప్రథమ పుత్రిక సీత గౌతమికి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. బుధవారం తానంచర్ల గ్రామంలో ఆమెను వారి కుటుంబసభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ కొలువు కోసం ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన-2024 డీఎస్సీ ఫలితాలలో గౌతమికి అవకాశం తగ్గడం అభినందనీయం. కాగా గౌతమి బాల్య విద్యాభ్యాసం తానంచెర్లలో ఐదవ తరగతి వరకు కొనసాగింది. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మహబూ బాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో కొనసాగింది. ఉన్నతమైన విద్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ బీఈడీ పూర్తి చేసింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన-2024 డీఎస్సీలో గౌతమికి ఎస్‌జీటీ టీచర్ పోస్టు దక్కడం విశేషం. ఈందర్భంగా సీనియర్ పాత్రికేయులు జిన్నా లచ్చయ్య గౌతమికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

గుండోజు స్పజనకు ఎస్‌జీటీలో16వ ర్యాంకు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణానికి చెందిన గుండోజు దేవేందర్-పద్మావతి దంపతుల కుమార్తె గుండోజు సృజనఉమాశశిధర్ 2024-డీఎస్సీలో ఎస్జీటీ జిల్లా 16వ ర్యాంకు సాధించింది. బుధవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాత గుండోజు విశ్వనాథం, తండ్రి గుండోజు దేవేందర్ ఉపాధ్యాయులు వారి విద్యా వారసత్వాన్ని సృజన కొనసాగింపు దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లి తండ్రులు, భర్త శశి, అత్తా మామలు గర్వంగా ఉందన్నారు. కష్టపడి సాధించిందని చెప్పారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రైవేటు ఆస్పత్రులు అనుమతులు తీసుకోవాలి

డీఎంహెచ్‌వో మురళీధర్

ప్రైవేటు ఆస్పత్రులు డయాగ్నస్టిక్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

మాతృశ్రీ డయాగ్నస్టిక్ సెంటర్ సీజ్

నవతెలంగాణ-తొర్రూర్




తొర్రూర్ పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ లైన్‌లో మాతృశ్రీ డయాగ్నస్టిక్ సెంటర్ అనుమతి లేకుండా నడుపుతున్నందుకుగాను సీజ్ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రైవేటు ఆస్పత్రులు డయాగ్నస్టిక్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు మాతృశ్రీ డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని సందీప్ ఎలాంటి అర్హతలు, అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టానికి విరుద్ధంగా నడుపుతున్నందుకుగాను సెంటర్‌ను సీజ్ చేయడం జరిగిందని, అతనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు తప్పని సరిగా జిల్లా వైద్య శాఖ కార్యాలయం నుండి అనుమతి తీసుకోవాలని, అలాగే నిర్వాహకులు వారు అందిస్తున్న సేవలకు తీసుకుంటున్న రుసుము వివరాలను, స్థానిక భాషలో ఆస్పత్రి ఆవరణలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ఆస్పత్రులకు వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా, బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని, హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని ఒకవేళ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యదికారులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ మీరాజ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, స్థానిక గిరిదావర్ బషీర్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటకృష్ణా రెడ్డి, ఏఎస్ఐ హరి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

దసరా రావణ వధ ఉత్సవాల నిర్వహణను అడ్డుకోవడం సరికాదు

రాజకీయాలకు అతీతంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నాం

సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర రావు

నవతెలంగాణ-తొర్రూరు



దసరా ఉత్సవాల నిర్వహణను అడ్డుకోవడం సరికాదని ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో 2002 సంవత్సరం నుంచి కొంతమంది మిత్రుల సలహా, సహాయ సహకారాలతో దసరా ఉత్సవాలు, రావణవధ వేడుకలను అత్యంత వైభవోపేతంగా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం దేవాదాయ శాఖ అధికారులకు పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా కొంతమంది దుష్టశక్తులు అనుమతి రాకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. ఏరోజు, ఏ పార్టీలకు అభ్యంతరం లేకుండా అన్ని వర్గాల భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలను నిర్వహించామని, వేలాదిమంది పాల్గొనే ఉత్సవాలపై కక్షసాదింపు చేశారని, ఆనవాయితీగా నిర్వహిస్తున్న వేడుకలను అడ్డుకొని ఏం సాధించలేరన్నారు. ప్రజల సంతోషంపై ద్వేషం ఎంతోకాలం నిలవదని, తొర్రూరు ప్రాంతంలో ఆధ్యాత్మికత, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా మాసంస్థ కొనసాగుతుందని, ప్రతి ఏడు అన్నారం రోడ్డులోని వేణుగోపాల స్వామి ఆలయ భూమిలో(శక్తి స్థల్) వద్ద దసరా వేడుకలు, రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం నిర్వహణ కోసం అనుమతి రాకుండా తీవ్రస్థాయిలో ఆఫీసర్లను ఒత్తిడికి గురి చేసి కొంతమంది పర్మిషన్ ను అడ్డుకోవడం జరిగిందని, రాబోయే కాలంలో వేడుకల నిర్వహణ కోసం ముందుకు సాగుతామని తెలిపారు. ప్రజలు జరుగుతున్న పరిణామాలను గమనించగలరని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో సభ్యులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, చామకూరి ఐలయ్య, ధరావత్ జైసింగ్ నాయక్, శీలం లింగన్న గౌడ్, సంకటాల సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ సబ్ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కాలం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక భార్గవి ఫంక్షన్ హాల్ లో డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర సమక్షంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రవి, ఉపాధ్యక్షులుగా రవీందర్, సహాయ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి, సభ్యులుగా జడల సురేందర్, హరీష్, తదితరులు ఎన్నికయ్యారు. కాగా వారి ఎన్నిక పట్ల అధికారులు, ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ డీలర్లు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

మత సామరస్యాన్ని చాటుకున్న హుస్సేన్

దేవీ శరన్నరాత్రి ఉత్సవాల్లో అన్నదానం ఏర్పాటు..

నవతెలంగాణ- ఇనుగుర్తి

మత సామరస్యానికి మన దేశం ప్రత్యేకత నిలుస్తుంది. ఒకరి పండుగలకు మరొకరు హాజరవుతూ ఉంటారు. అలాగే కులమతాలకు అతీతంగా ఎస్.ఎం. హుస్సేన్ కనకదుర్గమ్మ దేవిపై తమ భక్తిని చాటుకున్నారు. ఐక్యతకు చిహ్నంగా కనకదుర్గమ్మ అమ్మవారిని నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఎస్ఎం.హుస్సేన్ అబ్బాస్ అలీ ట్రస్ట్ ద్వారా సేవలను అందిస్తున్నారు. బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాత సామరస్యాన్ని చాటారు. గ్రామంలో కనకదుర్గమ్మ సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అభిప్రాయపడ్డారు. కుల మతాలు వేరైనా మానవత్వంతో సమాభావనతో మెలగాలని కోరారు. తమ గ్రామంలో ఇలాంటి సేవలు చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో దుర్గమ్మ అర్చకులు కృష్ణమాచార్యులు, వద్దిరాజు వెంకన్న, మోహన్, ఒద్దిరాజు వసంతరావు, పరుపాటి రాజేందర్ రెడ్డి, లింగాల నరసయ్య, నాగేశ్వరరావు, శ్రీధర్, శ్రీను, శ్రీకాంత్, దుర్గామాత కమిటీ సభ్యులు, అబ్బాస్ అలీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకోనే మహిళల పండుగనివచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా ఆటపాటలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎంపిఓ రహీం, తదితరులుపాల్గొన్నారు.

మహిళలు ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ

ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



స్థానిక టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయములో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ, వరంగల్ సర్కిల్ ఈఆర్వో కేంద్రాల నుండి మహిళా ఉద్యోగులు భారీ బతుకమ్మలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో బతుకమ్మ ఒకటని అన్నారు. 9 రోజుల పాటు ఆనందోత్సవాల మధ్య మహిళలు ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎండీ సతీమణి శ్రీమతి చాహత్ బాజ్ పాయ్, ఇన్చార్జి డైరెక్టర్(హెచ్ఆర్డి) బి ఆశోక్కుమార్, ఇన్చార్జిడైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి సదర్ లాల్, ఇన్చార్జి డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇన్చార్జి డైరెక్టర్ (ఆపరేషన్) టి . మధుసూదన్, సిజిఎంలు, కిషన్ రవీంద్రనాథ్ , అన్నపూర్ణ, ప్రభావతి , సునీత, నాగరాణి, చైతన్య, హన్మకొండ, వరంగల్ సర్కిల్ మహిళా ఉద్యోగులు, ఇంజనీర్స్, అకౌంట్స్, అర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

పూల పండుగకు సర్వం సిద్ధం

నేడు సద్దుల బతుకమ్మ

వివరాలు 2లో..



హనుమత్ సహిత శ్రీ మద్రాజరాజేశ్వరి పంచాయతన ఆలయంలో మహాలింగార్చన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పెద్దతూండ్ల గ్రామంలోని హనుమత్ సహిత శ్రీ మద్రాజరాజేశ్వరి పంచాయతన ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీచక్రపూజ, సరస్వతి హెూమం, శ్యామలా మాతంగి హెూమం, విద్యార్థులతో సరస్వతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య దంపతులు, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు దంపతులతోపాటు పలువురు హాజరై పూజలు చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

7

జయశంకర్ భూపాలపల్లి

గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

సింగరేణి విందులకు సీఐటీయూ వ్యతిరేకం

నాయకులు కంపేటి రాజయ్య



నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కార్మికులకు సింగరేణి నిధులతో విందు ఏర్పాటు చేయాలనే యాజమాన్య ఆలోచనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీ ఈ యు- సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. బుధవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్లో ఎన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిం గరేణి వ్యాప్తంగా కార్మికులకు, కుటుంబ సభ్యులకు స్థానిక అధికార రాజకీయ నాయకులను ఆహ్వానించి సింగరేణి యాజమాన్యం విందులను ఏర్పాటు చేయా లని అనుకుంటున్నదని, దీనిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సింగరేణి సొమ్ముతో విందుల పేరు తో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని చూస్తున్నదని అన్నారు. దానికి యాజమాన్యం వంత పాడుతు న్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అప్పుడు సింగరేణి కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆ విందులో స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి కూడా సహపంక్తి భోజనాలకు రావచ్చని తెలిపారు. ఇప్పటికే లాభాలు బోనస్ చెల్లించ డానికి సింగరేణి యాజమాన్యం చాలా ఇబ్బందులు పడిందని చెప్పారు. ఇప్పటికైనా యాజమాన్యం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి బకాయలు వసూలు చేయకుంటే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, తోట రమేష్, ఏసుబాబు, లక్ష్మణ్, నిరంజన్, భద్రయ్య ,రాముడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విందు కాదు గిఫ్టులు ఇవ్వాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం ఈనెల 11న తలపెట్టిన ఆలోచన ప్రకారం కార్మికులకు విందు కాకుండా, గిఫ్టులు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శులు మధుగాని విజేందర్, గురుజపెల్లి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమరయ్య భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ఈనెల 11 న హైదరాబాదులో సింగరేణి కార్మికులకు సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకాలపై వివరణ ఇస్తూ భోజనాలు ఏర్పాటు చేయాలనే ప్రయత్నం చేస్తుందని అన్నారు. భోజనాలు పేరు తో డబ్బును వృధా చేయకుండా దసరా కానుకగా కార్మికులకు గుర్తుండి పోయేలా గిఫ్టులు ఇవ్వాలని సూచించారు. భోజనాలపై కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, యాజమాన్యం ఆలోచించి గిఫ్ట్ లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, ఫిట్ సెక్రటరీలు ఎల్ శంకర్, పి శ్రీనివాస్, సతీష్ కార్మికులు పాల్గొన్నారు.

పీఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గంలో పర్వతగిరికి సముచిత స్థానం

నవతెలంగాణ - పర్వతగిరి

హైదరాబాదులో జరిగిన పీఆర్‌టియు రాష్ట్ర 35వ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గంలో పర్వతగిరి మండలం పీ ఆర్ టి యు నాయకులకు స్థానం లభించింది.అసోసియేట్ అధ్యక్షులుగా పొనుగోటి అశోక్ రావు, దీకొండ నరసింహారావు, బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియ మించబడిన దుంపేటి విశ్వనాథం, గొలుసు లక్ష్మయ్య,దడిశెట్టి రవికుమార్, బొమ్మెర కుమారస్వామినియమితులయ్యారు. రాష్ట్ర సెక్రటరీలుగా చిదురాల సుదర్శన్, తోగటి వేణులకు స్థానం కల్పించారు. పీఆర్‌టియు పర్వతగిరి మండల అధ్యక్షులు భూక్య రాములు, ప్రధానకార్యదర్శి మేడిది నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి, పుల్గం దామోదర్ రెడ్డికి నియామకానికి కృషిచేసిన వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ అభివ ృద్ధే ధ్యేయం అని ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుదవారం రాత్రి అప్పయపల్లి గ్రామంలో డీ.ఎం.ఎఫ్.టీ నిధుల నుండి రూ.4 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ఫ్యూరి ఫైడ్ షెడ్డు ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో ఎస్.డీ.ఎఫ్ నిధుల నుండి రూ.4.95 లక్షలతో నూతనంగా నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు

న్యాయం చేయాలని

కలెక్టర్‌కు బాధితుడి వినతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన ముత్యాల రాజేందర్, తండ్రి కొమురయ్య 2024 డీఎస్సీలో వరంగల్ జిల్లా తెలుగు లాంగ్వేజ్ పండిట్ విభాగంలో జిల్లా స్థాయిలో 6వ ర్యాంకు సాధించారు. ఎనిమిదోవ ర్యాంకు వారికి నియామక పత్రం అందించారు నాకెందుకు రాలేదు అని వివరణ కోరుతూ కలెక్టర్‌లకు వినతి పత్రం అందించారు. నోటిఫికేషన్ ప్రకారం ఓపెన్ కేటగిరి గౌట్ లో ఒక పోస్టు, లోకల్ బాడీలో మూడు పోస్టులు గలవు. ఒకటవ ర్యాంకు అభ్యర్థికి గౌట్ లో పోస్టు కేటాయింపు జరిగింది. మిగిలిన మూడు లోకల్ బాడీ పోస్టులలో ఒకటి మహిళ విభాగంలో మిగిలిన రెండు జనరల్ కేట గిరి పోస్టులలో నా ముందు వరుసలో ఉన్న రెండవ ర్యాంకు అభ్యర్థి కి, ఐదవ ర్యాంకు అభ్యర్థికి మహిళా రిజర్వేషన్ పోస్టుల కేటాయింపు జరిగింది. మూడు, నాలు గు ర్యాంకు అభ్యర్థులు హాజరు కాలేదు. మిగిలిన ఒక్క పోస్టు జనరల్ విభాగంలో నాకు కాకుండా నా తర్వాతి 8వ స్థానంలో ఉన్న మహిళకు కేటాయింపు జరిగింది. ఈ విషయమై తమరు గమనించి నాకు సత్వర న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్కు వినతి పత్రాన్ని అందించారు.

కనకదుర్గ ఆలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ నర్సంపేట రోడ్డులోని కనకదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మహా అన్నదాన కార్యక్రమానికి కాశిబుగ్గ చుట్టు ప్రక్కల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సురేష్, సరోజన, వెంకటేశ్వరరావు, వేణు, ప్రభాకర్, శారద, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో...

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో దుర్గ మాత విగ్రహాల వద్ద అన్న ప్రసాద వితరణ బుధవారం చేపట్టారు. కాళేశ్వరంలో అమ్మ భవాణి కమిటీ ఏర్పటు చేసిన దుర్గ భవాణి వద్ద ఏడవ రోజు బుధవారం మహదేవపూర్ వాస్తవ్యులు విశ్రాంత ఉద్యోగులు గుజ్జేటి రాజవిరు, సీనియార్ పాత్రికేయులు శ్రీని వాస్ అద్వర్యంలో అన్నా ప్రసాద వితరన సూమరు 300 మందికి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మమత, నాగ రాజు, కమిటీ సభ్యులు సంతోష్‌తోపాటు సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



ఏరియా వర్క్ షాప్‌లో మహా అన్నదానం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్‌లో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ రంజిత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు, సూర్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్గీకరణ చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వర్గీకరణ చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అన్నారు డీఎస్సీ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మాదిగలకు మోసం చేసినందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ... దేశ సర్వోన్నత న్యా యస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ ఆయా రాష్ట్రాల అభిప్రాయం మేరకు వర్గీకరణ చేపట్టాలని తీర్పునిచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కారన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి ఉద్యోగ నియామకాల లో మాదిగలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే మాదిగ సామాజిక వర్గం వైపు నుండి తీవ్ర ప్రతిఘటనలకు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో గాంధీభవన్ ముట్టడి చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ నాయకులకు ఉన్నదని గుర్తు చేశారు మంత్రులు ఎమ్మెల్యేలు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు అన్ని మండలల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రకృతికే అందంమన బతుకమ్మ సంబరమని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం ఆవరణలో జిల్లా అధికార యంత్రాంగం బ తుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసికలెక్టర్ రిజ్వాన్‌బాషా హాజరయ్యారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను తిలకించి మహిళా అధికారులను, ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయంలో రంగురంగుపూల బతుకమ్మలతోపండుగ వాతావరణం నెలకొంది. కలెక్టర్ సతీసమేతంగా బతుకమ్మ పాటలకు లయబద్దంగా అటలాడగా మహిళల కేరింతలతో సభాప్రాంగణం మార్మోగింది. కలెక్టర్ దంపతులు మహిళలతో బతుకమ్మ ఆటఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ కొమురయ్య, ఎస్‌హెచ్‌జి మహిళలు, అధికారులు రాధాకిషన్, రవీందర్, ఏట మల్సూరి, టిఎన్జిఓ అధ్యక్షుడు ఖాజా షరీఫ్, సెక్రటరీ శ్రీనివాస్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మానసిక ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట

వ్యక్తిగత ఎదుగుదల, లక్ష్యాలను సాధనకు మానసిక ఆరోగ్యం ముఖ్యమని ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సైకాలజిస్ట్ బి.పూర్ణిమ తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలువిషయాలను వెల్లడించారు. సైకాలజిస్ట్ మంచి మానసిక ఆరోగ్యం, ఇతరులతో ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పరచుకోవడానికి, నిర్వహించడానికి సహాయపడుతుంది. మానసికంగా స్థిరంగా, మానసికంగా ధృఢంగా ఉన్న వ్యక్తికష్టమైన, భావోద్వేగ పరిస్థితులను సులభంగా నిర్వహిస్తాడన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న బోనెపల్లి

- సొంత ఖర్చులతో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు
- నేడు విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే జిఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారంకు చెందిన కాంగ్రెస్‌జిల్లా నాయకులు బోనెపల్లి రఘుపతిరెడ్డి గ్రామ అభివృద్ధికి నిరంతరం కషి చేస్తున్నాడు. పుట్టిన గ్రామానికి ఏదైనా చేయాలని తలంపుతో రూ.1లక్షతో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. సద్దుల బతుకమ్మ ఆడే ప్రాంగణాన్ని మొరంతో చదునుచేయించాడు.ఈ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించనున్నారు. రఘుపతి రెడ్డి గతంలో హనుమాన్ మందిరానికి సొంత నిధులతో స్లాబ్ నిర్మాణం చేపట్టడమే కాక, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో, శ్రీరామనవమి ఉత్సవాలలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేసిన బోనపెల్లిని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

వడ్డెర సంఘం యూత్ అధ్యక్షులుగా సాయికుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా యూత్‌అధ్యక్షునిగా గుంజె సాయికుమార్ నీయమిస్తున్నట్లు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ వడ్డెర ఐక్యత అభివద్ధి కోసం కషి చేస్తానని అలాగే వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులకీ జిల్లా నాయకులకి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

న్యూశాయంపేటలో బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణలో అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ అని న్యూ శాయంపేట ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మన న్యూ శాయంపేట కోట చెరువు వద్ద అంగరంగ వైభవంగా జరిగే సద్దుల బతుకమ్మకు గురువారం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినదని 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. ఆడబిడ్డలందరూ మనకోటచెరువువద్ద ఘనంగా జరుపుకోవాలన్నారు.

స్కూల్ అసిస్టెంట్ 2వ ర్యాంక్ దక్కించుకున్న నరేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ముంజ నరేష్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో డీఎస్సీ- 2024 లో స్కూల్ అసిస్టెంట్(సోషల్ స్టడీస్)ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ డీఎస్సీలో ఎంపీక కావడంతో నరేష్ తల్లిదండ్రులు తమా సంతోషాన్ని వ్యక్తపరిచారు. బుధవారం మధ్యహ్నాం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు స్వీకరించే సభలో పాల్గొని సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడంతో గ్రామ ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రాజిరెడ్డి

శాయంపేట : మండలంలోని కాట్రపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డాక్టర్ చల్లా రాజిరెడ్డి పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. పిఆర్‌టియు సంఘం అభివృద్ధికి పాటుపడుతుండడం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మండల, జిల్లా, రా ష్ట్ర బాధ్యులుగా వివిధ హోదాల్లో పని చేస్తుండడంతో ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. తన నియామకానికి సహకరిం చిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, శ్రీహరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కులపెద్దలా.... గద్దలా ?

- పంచాయితీల పేర బాధితుల నిలువుదోపిడీ
- డిపాజిట్లు ఇస్తేనే పంచాయతీ
- దర్జాగా అక్రమార్జనకు పాల్పడుతున్న పెద్దమనుషులు ?
- పోలీసులు కఠిన చర్యలు తీసుకునేనా ?
- వీధిన పడుతున్న బాధితులు

నవతెలంగాణ-వేలేరు

పంచాయితీల పరిష్కారంలో పెద్దమనుషులు, కులపెద్దలుగా సమాజంలో వ్యవహరించబడుతున్న వారు గద్దల్లా బాధితులను పీక్కుతింటున్నారని ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. తమకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని పెద్దలను ఆశ్రయించే వారిని డిపాజిట్ల పేరుతో నగదు మొత్తాన్ని తమ వద్ద నిల్వ ఉంచుకుని పంచాయితీని రోజుల తరబడి వాయిదాలు వేస్తూ ఖర్చుల పేరుతో పబ్బంగడుపుతూ డిపాజిట్ మొత్తాన్ని ఖాళీ చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేలేరు మండలంలోని మల్లికుదుర్లకు చెందిన అక్కాచెల్లెళ్లు శ్రీరామోజు వరలక్ష్మి, శ్రీదేవిలు తమ వారసత్వ వ్యవసాయ భూమి సర్వే నెం. 434లో 8 గుంటలను ముగ్గురు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిం చుకున్నారని ప్రశ్నించిన తమను బెదిరిస్తున్నారన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దమనుషులను ఆశ్రయించగా డిపాజిట్లు డిమాండ్ చేస్తే సమస్యపరిష్కరిస్తా మని నమ్మబలికి రూ.60 వేలకు పైగా డిపాజిట్‌తీసుకుని మాభూమి కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించారని పంచాయతీ తీర్మానం చేశారన్నారు. అక్రమంగా ఆక్రమించుకొని పట్టా చేయించుకున్న వ్యక్తుల నుండి తమ భూమి తమకి ఇప్పించలేదని మా సమస్యను పరిష్కరించకుండా, డిపాజిట్ డబ్బులు తిరిగిఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడిగిన ప్రతిసారి మహిళలమని చూడకుండా డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వకుండా అసభ్యపదజాలంతో ధూషిస్తున్నారన్నారు. అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తులకు మాకు భూమి ఇవ్వాలని తెలపకుండా అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తుల వైపు ఉంటూ మోసం చేస్తున్నారని



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత మహిళలు తెలిపారు.

ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసి ధర్మసాగర్ సీఐ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. డిపాజిట్ మొత్తం ఇవ్వకుండా, పంచాయితీని తేల్చ కుండా దాటవేస్తున్న పెద్ద మనుషులపై వేలేరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేయాలని విన్నవించారు. పెద్దమనుషులు తాము డిపాజిట్ కింద చెల్లించిన రూ.60 వేలతోపాటు ఆరోజు పంచాయతీ తీర్మానంలో తీర్పు ప్రకారం తమ భూమి తమకు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

కాగా ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద మనుషుల తీరుపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇదేవిధంగా మండలంలోని చాలా గ్రామాల్లో పెద్దమనుషులుగా వ్యవహరించే వ్యక్తులు బాధితులకు న్యాయం జరిగేలా తీర్పు అమలు చేయకుండా డిపాజిట్లు గళ్లంతు చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని, వివాదంలో ఉన్న ఇరువురితో నాణ్చివేత ధోరణి అవలంభిస్తూ పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా పోలీస్‌స్టేషన్‌లో లాబీయింగ్‌కు ప్రయత్నిస్తున్నట్లు మండలవ్యాప్తంగా ప్రజల్లో చర్చ జరుగుతుంది. డిపాజిట్ తీసుకొని పంచాయతీలు చేసే పెద్ద మనుషుల భరతం పట్టేలా, వారి వ్యవహారశైలికి అడ్డుకట్ట వేసేలా పోలీస్ వారు తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ప్రజలు ఆశిస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉపాధ్యాయ పోస్టులుభర్తీ చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన అనంతరమే డీయస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఎంఎస్పీ, జాతీయ నేత మంద కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, బండారు సురేందర్ మాదిగ ఎంఎస్పి, జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం మీదుగా కలెక్టరేట్ వరకు నల్ల జెండాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు మాట ఇచ్చి తప్పినందుకు కలెక్టరేట్ ముందు నల్లజెండాలతో నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు లోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కష్ణ మాదిగ నేతత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నాం అని అన్నారు. దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని, ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచిపోయి డి ఎస్ సి ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారు. ఇదిసరైంది కాదని,ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని కోరుతున్నాం. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నాం. ఏ ఉద్యోగ నియామకాలైన ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తరువాతనే చేపట్టాలని కోరుతున్నాం హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఎంఎస్పీ జాతీయనేత వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, మంద రాజు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బొక్కల నారాయణమాదిగ, గంగారపు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

9

వరంగల్-ములుగు

గురువారం | అక్టోబర్ 10, 2024 | www.navatelangana.com

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికీ చోటు

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కాటం మల్లారెడ్డి ఎంపిక



నవతెలంగాణ-గోవిందరావుపేట

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నికల్లో మండలానికి చెందిన ఇరువురికి చోటు లభించడం పట్ల పీఆర్‌టీయూ మండల శాఖ హర్షం వ్యక్తం చేస్తుంది. బుధవారం మండల కేంద్రంలో అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, తులసీరామ్ లు మాట్లాడుతూ 35 రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కాటం మల్లారెడ్డి, జడ్పీహెచ్ఎస్ చల్వాయి హెచ్ఎం, ఎంపీ యుపిఎస్ సోమల గడ్డ స్కూల్ అసిస్టెంట్ మాలోతు వీరులు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ మండల శాఖ పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కోకిల శ్రీ రంగం, రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పుల్లం దామోదర్‌రెడి, పీఆర్‌టీయూ మండల శాఖ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు.



ప్రజాభిప్రాయ సేకరణలో భిన్నాభిప్రాయాలు

నవతెలంగాణ-మంగపేట:

మండలంలోని మల్లూరు గ్రామంలో గిరిజన సొసైటీ ద్వారా ఇసుక క్వారీ నిర్వహించటానికి అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ సమక్షంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభలో క్వారీ నిర్వహణపై మల్లూరు గ్రామ ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. మల్లూరు పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఈ పీసీడీ సునీత ల పర్యవేక్షణలో జరిగింది. ఈసందర్భంగా ఈఈ పీసీడీ సునీత మాట్లాడుతూ మామిడిగూడెం గ్రామ సమీపములో గల గోదావరి నుండి సుమారు 15 హెక్టార్లలో 3లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి తెలంగాణ పర్యావరణ మంత్రిత్వ శాఖ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఈసమావేశం ఏర్పాటు చేశామని తెలిపింది. కావున ప్రజలు ఈ క్వారీ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరింది. శ్రీ సాయి మానస నేచర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ ఈ ప్రాంతంలో పర్యావరణం పై జరిపిన సర్వేలోని విషయాలను వారి ప్రతినిధులచే సమావేశంలో గ్రామ ప్రజలకు వివరించింది. అనంతరం మల్లూరు ప్రజలు గ్రామ సభలో మిశ్రమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు మాట్లాడుతూ గోదావరి నది గ్రామం మొత్తానికి సంబంధించినదని కనుక ఇసుక క్వారీల్లో పనులు చేయడానికి గిరిజనేతరులకు కూడా అవకాశం కల్పించి వారి అర్థికాపురోగతికి సహకరించాలని కోరారు. ప్రస్తుతం గ్రామంలో నడుస్తున్న క్వారీలో గిరిజనేతరులకు సక్రమంగా పని కల్పించడం లేదని గ్రామసభ ముఖంగా అధికారులకు తెలియజేశారు. మరి కొంతమంది రైతులు ప్రస్తుతం గ్రామంలో నడుస్తున్న క్వారీలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరపడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయి నీటి ఎద్దడి సమస్య తలెత్తిందని కావున ప్రజలకు హాని చేసే క్వారీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. లక్ష క్యూబిక్ మీటర్లు ఇసుక తోడితేనే గ్రామంలోని బావులు అడుగంటిపోయాయని ఇప్పుడు మూడు లక్షల క్యూబిక్ మీటర్లు అంటే పరిస్థితి చేయి దాటి పోతుందేమోనని సందేహం వ్యక్తం చేశారు. ఇసుక క్వారీ మూలంగా లబ్ధి పొందిన వారు గ్రామంలో ఇసుక క్వారీ నిర్వహించడానికి ఎలాంటి ఇబ్బందులు లేవని పర్యావరణానికి కలిగే ముప్పేమి లేదని అనేక మందికి ఉపాధి దొరుకుతూ ఆర్థికంగా బలపడుతున్నామని కావున తప్పకుండా గ్రామంలో వారి ఏర్పాటు చేయాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మల్లూరు గ్రామ ప్రజల అభిప్రాయాలు విన్న ప్రశ్నలు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ క్వారీ ఏర్పాటు విషయంలో ప్రజల అభిప్రాయం మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపాడు. సమావేశంలో ప్రజల నుంచి సేకరించిన ప్రతి విషయాన్ని పర్యావరణ మంత్రిత్వ శాఖకు పంపిస్తామని సునీత తెలిపింది. ఈకార్యక్రమంలో మైనింగ్ ఏడి జయరాజ్, మినరల్ డెవలప్‌మెంట్ పిఓ శ్రీకాంత్, ఎంపీడీవో బద్రు, ఇన్‌ఛార్జ్, తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కిషన్, గిరిజన సంఘాల నాయకులు తోలం శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-తాడ్వాయి

మండల వ్యాప్తంగా పండుగ శోభ అంతరించుకుంది. నేడు కాటాపూర్ లో జరిగే బతుకమ్మ వేడుకకు అన్నారం పెద్ద చెరువు వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాటాపూర్ పంచాయతీ కార్యదర్శి కోరం భాగ్యరాణి, గంగారం ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ఈసం శారద లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చెరువు వద్ద ఉన్న బతుకమ్మ విగ్రహాలకు కలర్లు వేయించి, విద్యుత్ లైట్లు అమర్చి, వెలుగులు కూడా వెలిగించారు. పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. నేడు గురువారం సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహిళలు వచ్చి సద్దుల బతుకమ్మ ఆటలు సంతోషంగా ఆడుకోవాలని కోరారు. ఇది ఇలా ఉంటే మండలంలో సద్దుల బతుకమ్మ, విజయదశమి పుష్కరించుకుని వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు బంధువులు ఆడబిడ్డలు రాకతో ప్రతి సద్దుల బతుకమ్మ వేడుకలకు మండల వ్యాప్తంగా అధికారులు సర్వం సిద్ధం చేశారు.

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. పండుగ వేళ పస్తులేనా..!





దసరా పండుగ వేళ పేదలకు ధరల 'దడ'

సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న నిత్యవసరాల ధరలు..

నవతెలంగాణ-గార్ల:

సామాన్యులకు దసరా పండుగ షాక్ ఇచ్చింది. ఏంటని అనుకుంటున్నారా.. కేవలం వారం రోజుల్లోనే ధరలు డబుల్ రెట్టింపు అయ్యాయి. దీంతో చాలా మంది పేదలు, సామాన్యులపై ధరల ప్రభావం పడుతోంది. కూరగాయల ధరలు రోజు రోజుకు మండిపోతున్నాయి. టమాటా, బెండకాయ, బీరకాయ, వంకాయ, ఆకుకూరలు కిలో రూ.100 చేరుకుంది. దీంతో సామాన్యుల పరిస్థితి 'ఏం తినేటట్టు లేదు.. ఏం కొనేటట్టు లేదు..నాగులో నాగన్న' అన్న చందంగా తయారైంది. భారీగా పెరిగిన కూరగాయల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. దసరా పండగ నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఉల్లి, టమాటా సహా ఏ కూరగాయలు కొందామన్నా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిల్లర మార్కెట్‌లో కిలో టమాటా ధర రూ.80 పలుకుతుండడం, కూరగాయలు కొనేందుకు సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. కూరగాయల ధరలు చికెన్ ధరతో పోటీ పడుతున్నాయి. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, అల్లం, టమాట, పచ్చిమిర్చి, బీరకాయ, బెండకాయ, వంకాయ ఇలా ఏదీ తీసుకున్నా కిలో 100 పైనే ఉంది. గత వారం రోజుల క్రితం ఉన్న ధర ఒక్కసారిగా డబుల్ అయిందని గృహిణులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మిలిగిన కూరగాయల రేట్లు సైతం ఆకాశాన్ని అంటుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇలా అయితే బతికేది ఎలా అంటూ పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వంటింట్లో మంటలు.. సల సల కాగుతున్న నూనె ధరలు..

పోపు పెట్టాలన్న, రుచికరంగా కూర వండాలన్న, దోసెలు, గారెలు వేయాలన్నా, దసరా పండుగ వేల వివిధ రకాలైన పిండి వంటలు చేయాలన్న నూనెనే ప్రధానం. కాని కుకింగ్ ఆయిల్ రేట్లు మండి పోతున్నాయి. ప్రస్తుతం లీటర్‌కి రూ.25 నుంచి రూ.35 వరకు పెరిగింది. ఇది త్వరలో మరింత ఎక్కువగా పెరుగుతుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. వండకుండానే సలసల కాగిపోతుంది వంట నూనె. కళాయిలో వేయ కుండానే కొనుగోలు చేయడానికి వెళుతున్నప్పుడే సలాసలా కాగుతోందని మహిళలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పక్క కూరగాయల ధరలు, మరోపక్క నిత్యవసర వస్తువుల రేట్లు భారీగా పెరిగి సామాన్య ప్రజలకి దసరా పండుగ సందడి దూరమవుతుందనే అభిప్రాయం గృహిణిలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూరగాయలు, నిత్యవసర వస్తువుల రేట్లు తగ్గించాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వాలు చర్యలు తీసుకొని ధరలు తగ్గించాలి

అలువాల సత్యవతి, ఐద్వా మండల కార్యదర్శి



సామాన్యులకు భారంగా మారిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు నియంత్రించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. నిత్యం రోజు వారి కూలీ పనులు చేసుకునే కూలీలు, కార్మికుల కుటుంబాలపై ధరలు ప్రభావం పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

ధరలను నియంత్రించాలి

తాళ్లపల్లి రమా, గృహిణి



పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనేందుకు ఆర్థికంగా బాగా ఇబ్బంది అవుతున్నాయి. కిలో టమాటా కొనే చోట పావు కేజీ, అర కేజీతో సర్దు కుంటున్నాం. ధరలు పెరగడం వల్ల ఇటు వ్యాపారికి, రైతుకుగాని నష్టమే జరుగుతుంది. దళారులకు మాత్రమే లాభం జరుగుతుందని ఈ ధరలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

ఉపాధి హామీ కూలీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత..



నవతెలంగాణ-మంగపేట:

పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి జాగటి చిన్న డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలోని ఉపాధి హామీ పనుల ఏపీఓ ఎండి అంకుష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి, నాయకులు డి, నరేష్, కూలి నాయకులు ఇప్ప సమ్మయ్య, చెట్టుపల్లి రామకృష్ణ, రామ్మోహన్, సావిత్రమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-ములుగు

శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువత ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని ఎస్పీ డాక్టర్ శబరీష్ కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, విధుల్లో కనబరుస్తున్న తెగువ, ప్రతిభను తెలిపే విధంగా ఉండేలా తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈ నెల 20వతేదీ సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో కానీ డీఎస్పీ ములుగు కార్యాలయంలో కాని అందజేయాలన్నారు. మేయిల్ ద్వారా పంపించేవారు sp-mulugu@tspolice.gov.in అను మెయిల్‌కి పంపించాలన్నారు.. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగు తుందన్నారు.

నియామక పత్రాలు పొందడానికి 178 మంది హాజరు

నవతెలంగాణ- ములుగు

2024 డీఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా ములుగు జిల్లా నుండి 178 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోవడానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకి హాజరు కావడం జరిగింది. వీరిని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావడానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆధ్వర్యంలో 4 బస్సులు ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు నుండి ఏర్పాటు చేసి, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నలుగురు లైజనింగ్ ఆఫీసర్లు, 8 మంది సహాయలైనింగ్ ఆఫీసర్లు, ప్రతి బస్సుకి మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు పంపించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్‌లు ప్రత్యక్షంగా పర్య వేక్షించారు.